జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

**కావలెను**

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 304 విశాఖపట్నం | శనివారం 01 జులై 2023 | 8 పేజీలు | వెల : 5.00



# అసైన్డ్ భూములపై... కర్నాటక దారిలో ఏపి

అమరావతి, : రాష్ట్రవ్యాప్తంగా అసైన్డ్ తేనెతుట్టె కదులుతోంది.. అసైన్డ్ భూము ల అన్యాక్రాంతం.. తిరిగి వాటిని స్వాధీన పరచుకునేందుకు అవసరమైన కార్యాచరణ.. నిరుపేద దళిత అనుభవదారులకు హక్కులు.. క్రయ.. విక్రయాలు.. భూ వినియోగ మార్పిడి.. రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులతో ఏర్పాటయిన సబ్ కమిటీ వివిధ రాష్ట్రాల్లో ఆధ్యయనం చేసిన అనంతరం పలు ప్రతిపాద నలతో ముఖ్యమంత్రికి నివేదిక సమర్పించింది. నివేదికను పరిశీలించిన ప్రభుత్వం అసైన్డ హక్కులు కల్పిస్తూ చట్ట సవరణలు చేయాలా? ఆర్డినెన్స్ తీసుకు రావాలా? జీవోల ద్వారా మార్గదర్శకాలు జారీ చేయాలా అనే అంశాల ను నిశితంగా పరిశీలన జరుపుతోంది. దీనిపై వచ్చే నెల్లో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచా రం.రాష్ట్రంలో అసైన్డ్ భూముల బదిలీపై నిషేధం అమల్లో ఉంది. హక్కుదార్లకు భూము ల బదిలీకి సంబంధించి జీవితకాలపు నిషేధం ఉన్నందున నిరుపేద దళిత వర్గాలకు కేటాయించిన అసైన్డ్ భూముల వల్ల ప్రయోజనాలు పొందలేకపోతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. అసైన్డ్ భూముల బదిలీ నిషేధపు చట్టం 1977 సెక్షన్ 3,5 ప్రకారం రిజిస్ట్రేషన్లకు వీలులేదు. అసైన్డ భూముల హక్కుల బదలాయింపునకు సంబంధించి మంత్రులు ధర్మాన ప్రసాదరావు, ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, భూపరిపాలన ప్రధాన కమిషనర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులతో కూడిన సబ్ కమిటీ నాలుగు నెలల క్రితం కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పర్యటించి సుదీర్ఘంగా ఆధ్యయనం చేసి కొన్ని సిఫార్సులను ప్రభుత్వాని కి ప్రతిపాదనలు చేసింది. రాజధాని అమరావతిలో అసైన్డ్ రైతులకు కౌలు పరిహారం డిమాండ్లు ముందుకు రావటంతో పాటు గత ప్రభుత్వ హయాంలో అసైన్డ్ భూములను కారుచౌకగా దళిత రైతుల వద్ద నుంచి కొనుగోల్‌మాల్ చేశారనే అభియోగాల పై విచారణ జరుగుతోంది. దీంతో పాటు రాష్ట్రంలో నిరుపేద వర్గాలకు ఇళ్ల స్థలాల మంజూరుకు అసైన్డ్ భూముల అన్వేషణ జరుగుతోంది. అసైన్డ భూములు పొందిన నిరుపేద దళిత రైతులు బ్యాంక్ రుణాలు, ఇతర ప్రయోజనాలకు నోచుకోక, సరైన వనరులులేక అమ్ముకునే దారిలేక ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో మొత్తంగా అసైన్డ్ చట్టంలో మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అసైన్డ్ భూముల క్రయం, విక్రయాలు, లీజుకు ఇవ్వటం, గిఫ్ట్ డీడ్‌గా ప్రకటించటం, మార్ట్‌గేజ్, మార్పులు, చేర్పులకు చట్ట ప్రకారం అవకాశం లేదు. పరాధీనమైన భూముల గుర్తింపు.. ప్రస్తుతం అనుభవదారులకు హక్కులు కల్పించటంలో భాగంగా సబ్ కమిటీని నియమించింది.

(మిగతా 2లో..)

# మెట్రో రైల్లో ప్రధాని మోడీ...





న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్రమోడీ శుక్రవారం మెట్రో రైల్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా మెట్రో ప్రయాణీకులతో సరదాగా ఆయన ముచ్చటించారు. శుక్రవారం 'ఢిల్లీ విశ్వవిద్యాలయ శతాబ్ది ఉత్సవాల్లో' పాల్గొనేందుకు ఆయన ఉదయం ఢిల్లీలోని లోక్ కళ్యాణ్ మార్గ్ మెట్రో స్టేషన్ నుండి విశ్వవిద్యాలయ మెట్రో స్టేషన్ వరకు రైల్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆయన మెట్రో రైల్లోని ప్రయాణీకులతో మాట్లాడు తున్న మోడీ ఫొటోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా, ఢిల్లీ విశ్వవిద్యాలయం మే 1వ తేదీ 1922వ సంత్సరంలో స్థాపించబడింది. గడచిన వందేళ్లలో ఎంతోమంది విద్యార్థులకు అపారమైన విజ్ఞానాన్ని అందించింది. ప్రస్తుతం 86 విభాగాలు, 90 కళాశాలలు, 6 లక్షలకు పైగా విద్యార్థులు ఈ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసిస్తున్నారు.

# జగన్ ముందు బకాసురుడు కూడా తక్కువే: చంద్రబాబు



అమరావతి: చరిత్రలో ఉన్న రాక్షసులందరినీ మించిన రాక్షసుడు సీఎం జగన్ అని తెదేపా అధినేత చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఆయన ముందు బకాసురుడు కూడా తక్కువేనన్నారు..కృష్ణా జిల్లా అవనిగడ్డకు చెందిన వైకాపా నేత పరుచూరి సుభాష్ చంద్రబోస్ తెదేపాలో చేరారు. ఆయనకు చంద్రబాబు తెదేపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. "వచ్చే ఎన్నికల్లో వైకాపా ఓడితే రాష్ట్రం గెలిచినట్లే. రాష్ట్రం గెలుపు కోసం ప్రతిఒక్కరూ గ్రామగ్రామాన కష్టపడాలి. మనం మారకపోతే జీవితాలు మారవనే వాస్తవం గ్రహించే వైకాపా నేతలు తెదేపావైపు మొగ్గుచూపుతున్నారు. ప్రశాంతమైన విశాఖలో ఇప్పుడు భయపడే పరిస్థితి తీసుకొచ్చారు" అని చంద్రబాబు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్, తెదేపా నేతలు కొనకళ్ల బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు..



## రాజకీయాల్లో పోరాడే నాయకులు కావాలి: పవన్

భీమవరం: రాజకీయాల్లో సమర్థత ఉండాలని.. పోరాడే నాయకులు కావాలని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాకినాడకు చెందిన తోట సుధీర్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన నేతలు జనసేనలో చేరారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడారు. ''చట్టాలపై అవగాహన ఉన్న వ్యక్తుల్లో తోట సుధీర్ ఒకరు. ఆయన కుటుంబంతో నాకు సాన్నిహిత్యం ఉంది. పార్టీ బలంగా ఉండాలంటే అందరి మద్దతు అవసరం. వచ్చే ఎన్నికల్లో కాకినాడలో జనసేన జెండా ఎగరాలి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వైసిపికి ఒక్క సీటు కూడా రాకూడదు. ఎందుకు రాకూడదో అందరికీ తెలుసు. పోరాటం చేసే వారిపైనే కేసులు పెడుతున్నారు. ఉద్యోగులకు సమయానికి జీతాలు లేవు. రైతులకు మద్దతు ధర లేదు. వచ్చే నెల 4, 5 తేదీల్లో మరోసారి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పర్యటిస్తా" అని పవన్ అన్నారు.

# ఢిల్లీ ఆర్డినెన్స్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఆప్ సర్కార్



న్యూఢిల్లీ : దేశ రాజధానిలో బ్యూరోక్రాట్ల బదిలీలు, పోస్టింగ్‌లపై పట్టుబిగిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ఢిల్లీ ఆర్డినెన్స్‌ను ఆప్ సర్కార్ శుక్రవారం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ ఆర్డినెన్స రాజ్యాంగవిరుద్ధమని, ఇది ఏకపక్షంగా ఉందని పేర్కొంటూ ఆర్డినెన్స్‌ను తక్షణమే నిలిపివేయాలని అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఢిల్లీ ప్రభుత్వం కోరింది. తన పౌర అధికారులపై ఎన్నికైన ప్రభుత్వం నియంత్రణను ఈ ఆర్డినెన్స్ పక్కదారి పట్టించేలా ఉందని పేర్కొంది. కేంద్రం ఆర్డినెన్స్ ముఖ్యమంత్రిని ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేస్తూనే మరోవైపు ఎన్నికైన ప్రభుత్వాన్ని ధిక్కరించేలా ఉందని ఢిల్లీ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్ధానంలో దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొంది.నిబంధనల ప్రకారం లెఫ్టినెంట్ గవర్నర్ మంత్రి మండలి సహాయ సహకారాలకు అనుగుణంగా పనిచేయాల్సి ఉంటుందని ప్రభుత్వం వాదించింది. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్ రాజ్యాంగ ధర్మాసనం తీర్పుకు విరుద్ధంగా ఉందని స్పష్టం చేసింది. కాగా, ఢిల్లీ బ్యూరోక్రాట్ల బదిలీలు, పోస్టింగ్‌లపై పట్టు కోసం కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఢిల్లీ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ఆప్ తన పోరాటాన్ని ఉధృతం చేయనుంది. జులై 3 నుంచి ఆర్డినెన్స్ ప్రతులను దగం చేసేలా దశల వారీ ప్రచార కార్యక్రమానికి ఆప్ పిలుపు ఇచ్చింది.దేశ రాజధానిలో బ్యూరోక్రాట్ల సర్వీసులపై పట్టు బిగించే ఆర్డినెన్స్ ప్రతులను ఢిల్లీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ దగ్ధం చేస్తారు. ఎన్నికైన ఢిల్లీ ప్రభుత్వ అధికారాలను కోత విధిస్తూ మే 19న కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. ఈ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా తమ పోరాటానికి సహకరించాలని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ విపక్ష నేతలను కలిసి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ఆర్డినెన్స్ దేశ సమాఖ్య వ్యవస్ధకు, సమాఖ్య స్ఫూర్తికి విఘాతమని కేజ్రీవాల్ చెబుతున్నారు. ఆర్డినెన్స్ విషయంలో పలు బీజేపీయేతర పక్షాలు ఆప్‌నకు మద్దతుగా నిలిచాయి. ఇక ఈ అంశంపై కాంగ్రెస్ ఇంకా తన వైఖరి స్పష్టం చేయలేదు. పట్నా భేటీలోనూ కాంగ్రెస్ మద్దతును ఆప్ కోరగా ఇరు పార్టీలు ఈ అంశాన్ని పరిష్కరించుకోవాలని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సూచించారు.

# ముంబైలో ఎడతెగని వర్షాలు..




ముంబై: మహారాష్ట్ర రాజధాని ముంబైలో గత వారం రోజులుగా ఎడతెగని వర్షాలు కురుస్తున్నాయి. గత ఆదివారం నుంచి విరామం లేకుండా ముంబై నగరాన్ని వర్షాలు ముంచెత్తుతూనే ఉన్నాయి. దాంతో లోతలోతట్టు ప్రాంతాలన్నీ నీట మునిగాయి. నగరంలోని అంధేరీ సహా పలు ఏరియాల్లోని అండర్‌పాస్‌లు, సబ్‌వేలలో వరద నీరు నిలవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది.ఉదయం కూడా అంధేరీలో భారీ వర్షం పడటంతో సబ్‌వేలో భారీగా వరదనీరు నిలిచింది. దాంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఆ తర్వాత వర్షం తగ్గుముఖం పట్టడంతో నీటిని తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. ఈసారి రుతుపవనాల రాక ఆలస్యమైనప్పటికీ ముంబైలో జూన్ నెలలో కురువాల్సిన వర్షాల్లో 97 శాతం కురిశాయని అధికారులు తెలిపారు.మరోవైపు ముంబైలోని ఆరేబియా సముద్ర తీరం అల్లకల్లోలంగా మారింది. సముద్ర తీరాన్ని ఆనుకుని ఉన్న మెరైన్ డ్రైవ్ (నేతాజీ సుభాష్ చంద్రబోస్ రోడ్డు) వైపు అలలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్

BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే | జై భీమ్ | జై బహుజన | జై భారత్

## రాష్ట్ర ప్రభుత్వ నూతన విద్యుత్ విధానాలను ఖండిస్తూ వామపక్షాల నిరసన




గుడివాడ : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అవలంబిస్తున్న విద్యుత్ విధానాలను ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గుడివాడ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వామపక్షాల నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు గూడపాటి ప్రకాష్‌బాబు ఆర్‌సిపి రెడ్డిలు మాట్లాడుతూ ప్రజలపై విద్యుత్ భారాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల విధానాన్ని తక్షణమే రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవడం, ట్రూ అప్ సర్దుబాటు చార్జీలు వసూళ్లను నిలిపి వెయ్యకుంటే వామపక్షాల ఆధ్వర్యంలో ఉద్యమం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి లక్ష్మణరావు, రైతు సంఘం కార్యదర్శి నీలం మురళీకృష్ణరెడ్డి, ఐద్వా కార్యదర్శి రజిని, వామ పక్ష పార్టీల నాయకులు, ట్రేడ్ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ శాకాంబరి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



గుడివాడ : స్థానిక నాగవరప్పాడు వద్ద గల శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో శాకంబరీ ఉత్సవాలు అత్యంత వైభవంగా శుక్రారం జరిగాయి. వివిధ రకాల కూరగాయలు, పండ్లతో శ్రీ శాకంబరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారికి వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా అమ్మవారికి ఆషాడ సారె సమర్పించి, మహిళా భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ శాకంబరీ దేవి అమ్మవారి ఆశీస్సులతో పాడి పంటలతో రైతాంగం సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో శాకాంబరి ఉత్సవాలను శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు వేద పండితులు తెలియచేశారు. కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో నిర్వహించిన వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారం లో ఎమ్మెల్యే వైసీపీ ఇన్చార్జిల చొరవ అభినందనీయం



చీరాల, జూన్ 30, ప్రజాపాలన : రైతుల సమస్యలు తెలిసిన వెంటనే, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు, చీరాల ఎమ్మెల్యే కరణం బల రామ కృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు లు స్పందించే తీరు, అభినందనీయమని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూ రి రమణారెడ్డి, సీనియర్ నేత ఆసోది అంకాళ రెడ్డి, చీరాలనగర్ సచివాలయాల కన్వీనర్ బక్కా చిన అద్దంకిరెడ్డి లు అన్నారు. చీరాల మండ లం చీరాల నగర్ (పాత చీరాల) పంచాయతీ పరిధిలో, పొలాలకు సాగునీరు అందేందుకు, బావులలో అడ్డంకులు గా ఉన్న రాళ్ల ను, కన్వీ నర్ బక్కా చిన్న అద్దంకి రెడ్డి, సీనియర్ నేత ఆసోది అంకాళ రెడ్డి ల ఆధ్వర్యంలో, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి పర్యవేక్షణలో, అడ్డంకులుగా ఉన్న రాళ్ళను తొలగించారు. పొలాలకు సాగునీరు అందేందుకు, బావులలో రాళ్లు అడ్డంకులుగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామని, రైతులు తెలుపగా రైతులతో కలిసి తాము, ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇన్చార్జిల దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే, వారు చొరవ చూపి, అధికారులతో వెంటనే మాట్లాడి, ఇబ్బందులు లేకుండా చూడటం హర్షనీయ మన్నారు. ఎమ్మెల్యే వైసీపీ ఇన్చార్జిల ఆదేశా ల మేరకు, అధికారులు యుద్ధ ప్రాతిపది కన, రైతుల సమస్యలను పరిష్కరించటం జరిగిందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండ లి చైర్మన్ కావూరి రమణారెడ్డి, సీనియర్ నేత ఆసోది అంకాళ రెడ్డి, చీరాల నగర్ సచివాలయాల కన్వీనర్ బక్కా చిన అద్దంకి రెడ్డి లతోపాటు, నీటిపారుదల శాఖ ఏఈ పవన్, శివనాగులు రెడ్డి, బాజీ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హత్యయత్నం కేసులో నిందితులు అరెస్ట్



ప్రజాపాలన బాపట్ల రూరల్ జూన్ 30:బాపట్ల చుండూరుపల్లి లో పొలం వివాదంలో దళితులపై జరిగిన ఘటనలో నిందితులను అరెస్టు చేశామని డిఎస్పీ వెంకటేశులు బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. బాపట్ల మండలం చుండూరుపల్లి గ్రామానికి చెందిన అన్నదమ్ములు జాస్టి అంకమ్మ చౌదరి, వంశీకృష్ణల మధ్య కొంత కాలంగా వివాదం నడుస్తోందన్నారు. పొలం వంశీకృష్ణ పేరుపై ఉండటంతో అదే గ్రామానికి చెందిన మెరుగుమొలు సతీష్ బాబుకు వంశీకృష్ణ కౌలు కు ఇవ్వడంతో ఈనెల 22వ తేదీన కౌలు రైతులు అయిన మెరుగుమోలు సతీష్ బాబు అతని భార్య రాహేలు పొలం పని చేసుకుంటుండగా జాస్టి అంకమ్మ చౌదరి, జాస్టి నాగ దినేష్, జాస్టి సుజాత, జాస్టి నాగమణి, కులం పేరుతో దూషించి, కొచ్చర్ల బెనర్జీ తో కలిసివేట కొడవళ్లతో నరకడంతో బాధితులు స్థానికులు సహాయంతో బాపట్ల ఏరియా వైద్యశాలకు చేరుకున్నారన్నారు. క్షతగాత్రులకు వైద్యులు మెరుగైన వైద్యం అందించడంతో ప్రమాదం తప్పింది అని డిఎస్పీ తెలియజేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ కేసుతో పాటు, హత్యయత్నం కేసు నమోదు చేశామన్నారు. నిందితులు ఈనెల 29న నందూరు చుందూరు పల్లి అడ్డరోడ్డు ఎత్తు పోతల కాలువ వద్ద ఉన్న బిల్డింగ్ దగ్గర ఉన్నారన్న సమచారం మేరకు తమ సిబ్బంది నిందితులను అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. నిందితుల వద్ద రెండు కత్తులు బాధితులకు సంబంధించిన చరవానిని పోలీసులు తీసుకున్నారు. ఐదుగురు నిందితులలో కొచ్చర్ల బెనర్జీ (ఎస్సీ) అగ్రకులనికి నలుగురు చెందిన వారిపై ఎస్సీ, ఎస్టీ యాక్ట్ నమోదు చేశామని తెలిపారు. జాస్టి అంకమ్మ చౌదరిపై గతంలో పలు కేసులు ఉండడంతో త్వరలో రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని డిఎస్పి తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అరెస్ట్ చేసిన సిబ్బందిని డిఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ వేణుగోపాల్ రెడ్డి, ఎస్ఐ వెంకట ప్రసాద్ ఉన్నారు.

## రైతు సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం -ఎమ్మెల్యే సింహాద్రి



అవనిగడ్డ జూన్ 30: ప్రజాపాలన :రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి దే.పోయిన సంవత్సరము కన్నా ఈ సంవత్సరం పది రోజులు ముందలే దివిసీమ రైతాంగానికి సాగునీరు విడుదల చేసిన జగనన్న ప్రభుత్వం.ప్రతిపక్ష పార్టీ నేతలు చేసిన విమర్శలు నమ్మే స్థితిలో ప్రజలు,రైతులు ఎవరూ లేరు.అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు శుక్రవారం పులిగడ్డ ఆక్విడెక్ట్ వద్ద దిగువ మండలాలైన అవనిగడ్డ, కోడూరు,నాగాయలంక మండలాలుకు తాగు,సాగునీరు కె ఈ బి కెనాల్ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు , గుంటూరు–ఉమ్మడి కృష్ణ జిల్లాల రైతు విభాగం ఇంచార్జ్ కడవకోల్లు నరసింహారావు గారు,రైతులు వైసీపీ నాయకులు తో కలిసి కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు చేసి నీటిని విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ నాయకులు చేస్తున్న విమర్శలు అర్ధంపర్ధం లేకుండా ఉన్నాయని ఆయన అన్నారు.,వారు



చేస్తున్న విమర్శలు రాష్ట్రంలో ప్రజలు కానీ రైతాంగం గాని నమ్మే స్థితిలో లేరని రానున్న 2024 సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పదవులు చేపడతాం ఖాయమని ఆయన జోష్యం చెప్పినారు. రైతంగం పండించిన పంటకు సక్రమమైన గిట్టుబాటు ధర కల్పించి రైతు సంక్షేమమే లక్ష్యంగా రైతు అభివృద్ధి చెందాలని అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశపెట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు,వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంచెలంచెలుగా ఎదిగి హెచ్ పి సి ఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ గా పదవీ విరమణ చేసిన కొమరిక వెంకటేశ్వర్లు



విశాఖపట్టణం (ప్రజాపాలన ప్రతినిధి): హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పరిశ్రమలో(హెచ్ పి సి ఎల్)ఒక జూనియర్ ఆపరేషన్ టెక్నీషియన్ గా ఉద్యోగంలో చేరి అంచెలంచెలుగా ఎదిగి డిప్యూటీ జనరల్ మేనేజర్ గా పదవీ విరమణ చేశారు కొమరిక వెంకటేశ్వర్లు.విశాఖలోని హెచ్పీసీఎల్ కర్మాగారంలో 40 సంవత్సరాలు సేవలందించిన కొమరిక వెంకటేశ్వర్లు పదవీ విరమణ చేశారు. 1983లో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పరిశ్రమలో జూనియర్ ఆపరేషన్ టెక్నీషియన్ గా ఉద్యోగంలో చేరిన వెంకటేశ్వర్లు... ఆఫీసర్, డిప్యూటీ మేనేజర్, మేనేజర్, సీనియర్ మేనేజర్, చీఫ్ మేనేజర్, చివరగా డిప్యూటీ జనరల్ మేనేజర్ గా బాధ్యతలు నిర్వహించారు. తన ఉద్యోగ సమయంలో కార్మికుల సంఘానికి జనరల్ సెక్రటరీగా, ఇంకా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కి నాయకుడిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. అదేవిధంగా హెచ్పీసీఎల్ పరిశ్రమ తరపున అనేక చారిటీ ప్రోగ్రామ్స్ చేపట్టడమే కాకుండా తన సొంతంగా కొన్ని కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగింది. ఇంకా... స్నేహ క్లబ్లో 2003 సంవత్సరంలో నేషనల్ జనరల్ సెక్రెటరీగా కొమరిక వెంకటేశ్వర్లు చేరారు. పుస్తకం లేకుండా చదువు ఆగకూడదు అనే మూమెంట్ ను స్నేహ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ కె శివ భాగ్య రావు చేపట్టిన నాటినుండి నేటి వరకు అనేక సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ తదితర వస్తువులను అందజేస్తూ వచ్చారు. అంబేద్కర్ సిద్ధాంతాలతో రాజీ లేని జీవితాన్ని కొనసాగిస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో తాను ముందుకు వెళ్లడం జరుగుతుందని కొమరిక వెంకటేశ్వర్లు తెలియజేశారు.

## కర్నాటక దారిలో ఎపి

(మొదటి పేజీ తరువాయి)

ఇందులో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూముల రీ సర్వే కార్యక్రమంలో అసైన్డ్ భూములను గుర్తించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడటం, పరాధీనమైన భూములు స్వాధీన పరచుకోవటం, నిర్దిష్ట ప్రయోజనాలకు వినియోగించటంతో పాటు బదిలీల నిషేధ చట్టాలను సవరించడం ద్వారా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉంది. కర్నాటకలో ప్రభుత్వ అసైన్డ్ పరిరక్షణకు కర్నాటక పబ్లిక్ ల్యాండ్ కార్పొరేషన్ లిమిటెడ్ అనే చట్టబద్ధ సంస్థ ఏర్పాటయింది. ఆక్రమణలకు అడ్డుకట్ట వేసి అసైన్డ్ భూముల పరిరక్షణకు కార్పొరేషన్ బాధ్యత వహిస్తుంది. రాష్ట్రంలో కూడా ఇదే తరహాలో ఏర్పాటు చేయటంతో పాటు అసైన్డ్ భూములపై హక్కులు కల్పిస్తూ పట్టా జారీ చేయటంతో పాటు రిజిస్ట్రేషన్ చేయటం ద్వారా క్రయ, విక్రయాలకు అనువుగా ఆస్తిని అనుభవించే హక్కు పేదలకు కలుగుతుందనేది ప్రభుత్వ భావన. అయితే ఈ భూములు నిరుపేద వర్గాలకు కేటాయించటం వల్ల భవిష్యత్తుకు భరోసా ఉంటుంది. సొంత అవసరాలకు వీటిని అమ్ముకుని తిరిగి భూమిలేని నిరుపేద దళిత వర్గాలుగానే మిగిలిపోతున్నారని అందువల్ల క్రయ, విక్రయాలపై కొన్ని నిబంధనలు విధించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అసైన్డ్‌కు సంబంధించి వచ్చేనెల్లో ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుని వచ్చే కేబినెట్ సమావేశంలో ఆమోదించనున్నట్లు సమాచారం.



కీర్తిశేషులు కటికల కాంతమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చింతలపూడి వారి తరఫున 10వ తరగతి విద్యార్థిని సౌమ్యకు 6,000/- రూపాయలు విలువైన పుస్తకాలను అందించిన స్నేహ గ్రూప్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కాగిత వరప్రసాదరావు అంబేద్కర్ టీవీ కంటెంట్ ఓనర్ గురజాల శ్రీనివాసరావు, స్నేహ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రకాష్ , ప్రతాప్ మరియు పాస్టర్ పాలపర్తి యోహాన్

## అచ్చుతాపురం సాహితీ ఫార్మా పరిశ్రమలో ప్రమాదం



విశాఖపట్నం,ప్రజా పాలన ప్రతినిధి జూన్ 30: అచ్యుతాపురం సెజ్ లో సాహితీ ఫార్మా కంపెనీలో శుక్రవారం జరిగిన ప్రమాదం చాలా దురదృష్టకరమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను శుక్రవారం సాయంత్రం పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పరామర్శించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సాహితీ ఫార్మా కంపెనీలో ఉదయం షిఫ్ట్ లో 35 మంది పనిచేస్తున్నారని కంటైనర్ లో సాల్వెంట్ లోడ్ చేస్తున్నప్పుడు ప్రమాదం జరిగి మంటలు చెలరేగాయని చెప్పారు. ఈ ప్రమాదంలో ఏడుగురికి తీవ్ర గాయాలు కాగా వీరిలో నలుగురిని కిమ్స్ ఆస్పత్రికి, ఇద్దరిని కేజీహెచ్ కు, ఒకరిని అచ్చుతాపురం ఆసుపత్రికి తరలించారని మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో కాలిన గాయాలకు కేజీహెచ్ లో మెరుగైన చికిత్స లభిస్తుందందున కిమ్స్ లోని క్షతగాత్రులను కెజిహెచ్ కు తరలించినట్లు ఆయన తెలియజేశారు. సంఘటన పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిగ్భ్రాంతికి గురయ్యారని చెప్పారు. ప్రమాదం జరిగిన తీరుకు సంబంధించి వివరాలు సేకరిస్తున్నామని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ ప్రమాదంలో జంగాలపాలెం చెందిన పైలా సత్తిబాబుకు 95 శాతం గాయాలు కావడంతో అతడు మరణించాడని, విజయనగరం జిల్లాకు చెందిన ఉప్పాడ తిరుపతికి ఈ ప్రమాదంలో ఊపిరితిత్తులు దెబ్బతిని చనిపోయాడని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. కాగా భువనేశ్వర్ కు చెందిన రామేశ్వర్ 70 శాతం, అనకాపల్లి జిల్లా రేబాకకు చెందిన సాగిరెడ్డి రాజాబాబు 60 శాతం, నక్కపల్లి కి చెందిన ఎస్. అప్పారావు 55 శాతం గాయాలతో, పంచదారలకు చెందిన సింగంశెట్టి నూకనాయుడు 96 గాయాలతో కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. జరిగిన ప్రమాదం గురించి ముఖ్యమంత్రికి వివరించగా మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారని ఆయన తెలియజేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి చెప్పారు. క్షతగాత్రులకు ఇంకా మెరుగైన వైద్యం కావాల్సి వస్తే ఎక్కడికైనా తరలించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని కూడా ఆయన తెలియజేశారు.జరిగిన ఘటనపై అధికారులతో సమీక్షిస్తున్నామని ఇది ఎవరి నిర్లక్ష్యమని తెలినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అమర్నాథ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రమాదకర పరిశ్రమలపై ఎప్పటికప్పుడు సేఫ్టీ ఆడిట్ నిర్వహిస్తోందని అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని అమర్నాథ్ అన్నారు. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేజిహెచ్ సూపరింటెండెంట్ డా. శివానంద, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

### అమర్నాథ్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి: టిడిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి ఎం.ఎం. కొండయ్య



చీరాల, జూన్ 30, ప్రజాపాలన : అమర్నాథ్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, ప్రభుత్వాన్ని తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి ఎం.ఎం. కొండయ్య డిమాండ్ చేశారు.ముష్కర మూకల దాడిలో అసువులు బాసిన అమర్నాథ్ గౌడ్, మరణానికి కారకులైన నిందితులను, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా, త్వరిత గతిన విచారించి, దోషులను కఠినంగా శిక్షిం చాలని, వివిధ బీసీ సంఘాలు, దళిత సంఘాలు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో, నిర్వహించిన నిరసన ర్యాలీలో తెలుగు దేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి ఎం.ఎం. కొండ య్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా టిడిపిఇంచార్జ్ కొండయ్య మాట్లాడుతూ, కోర్టుల పట్ల, చట్టాల పట్ల, ప్రజలకు నమ్మకం కలిగేలా ప్రభుత్వం వ్యవహరించాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా,చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదేనన్నారు. యెనుముల యా నాది రావు, కొండయ్య, లాయర్ మస్తాన్ రావు, పలువురు ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో ఆర్బీ మోర్ వ్రాసిన "ఓ దళిత కమ్యూనిస్టు జ్ఞాపకాలు" పుస్తకావిష్కరణ




విశాఖపట్నం: అసందర్భంగా స్టీల్ ప్లాంట్ GM, HRD, టాగోర్ గారు అతిథిగా హాజరై ప్రసంగించారు.కమ్యూనిస్టులు కేవలం ఆర్థిక అసమానతల మీదే కాకుండా, సామాజిక అసమానతలమీదకూడా పోరాటాలు చెయ్యాలని పిలుపునిచ్చారు. మతోన్మాద రాజకీయాలకు చరమగీతం పాడాలంటే, బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే,లాల్ ఔర్ నీల్ కలిసి పనిచేయడం చారిత్రక అవసరం అన్నారు. KVPS నిర్వహించిన ఈ సభలో మాజీ MLC శర్మగారు, విశాఖపట్నం కార్పొరేటర్ డాక్టర్ గంగారాం గారు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ మాటూరి శ్రీనివాస్ గారూ, Steel plant SCST నాయకులు తవుడన్న బయ్యేమల్లయ్య సవరపు సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పుష్ప..2 సినిమా లో సబ్ ఇన్స్పెక్టర్ గా... గోకవరం గ్రామానికి చెందిన రఘు కు అవకాశం





జూన్ 30, గోకవరం ప్రజాపాలన:గోకవరం గ్రామానికి చెందిన దళిత యువకుడు తోలేటి రఘు పుష్ప..2 సినిమా లో సబ్ ఇన్స్పెక్టర్ గా నటిస్తున్నాడు. గతంలో రఘు సీరియల్ లో చిన్న చిన్న పాత్రలు పోషించాడు. గోకవరం గ్రామానికి చెందిన తోలేటి రఘు యూత్ ఐకాన్ స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న సినిమాలో ఎస్సై పెద్దబ్బ నాయుడు గా నటించడం మంచి పరిణామం చక్కని పాత్రలతో తను సినీ రంగంలో రాణించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. గోకవరం లిటిల్ క్రికెట్ స్టార్ టీ రఘు తన జీవిత ఆశయంలో ఎస్సై ఉద్యోగం పొందాలని దృఢత్వంతో ఉన్నప్పటికీ విజయం సాధించలేకపోయారు. ఇప్పుడు సినిమా తరహాలో ఎస్సైగా కనిపిస్తు తన జీవితంలో ఉన్న ఆశయాన్ని సినిమాలో నటించే పాత్ర ద్వారా ఆనందం పొందుతున్నారు. ఇలా మరెన్నో సినిమాల్లో నటించి ఉన్నతమైన స్థానంలో ఉండాలని సినిమాలో మరెన్నో పాత్రలు చేసి గోకవరం హీరోగా అనిపించుకోవాలి అభిమానులు కోరుకుంటున్నారు

## చిన్న హరివణం అంగన్వాడి శిథిలావస్థలో ఉంది మరమ్మత్తులు చేయండిలి: కేవ్ పీ స్ - డీ వైఫ్ వై



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి :కర్నూల్లు జిల్లా ఆదోని మండలం చిన్న హరివాణం గ్రామంలో దళిత కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని డివైఎఫ్ఐ, కెవిపిఎస్ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. అనంతరం కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిక్కప్ప, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు చిరంజీవి మాట్లాడుతూ దళిత కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రం లో కింద వేసి నల్ల లబండలు అన్ని లేచిపోవడంతో శిథిలావస్థకు చేరుకుంది చిన్నపిల్లలు కూర్చోవడానికి ఇబ్బంది పడుతున్నారు పిల్లలు అటు ఇటు నడిచేటప్పుడు అబండలు తగిలి పిల్లలకు దెబ్బలు తగులుతున్నాయి వెంటనే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గ్రామప్రజలు సమీకరించి గ్రామ సచివాలయం ముందు ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామాల లో తాగునీరు, డ్రైనేజీ, సిసి రోడ్లు మౌలిక వసతులు కల్పించకపోవడంతో ప్రభుత్వం విఫలం



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 30 (ప్రజా పాలన ప్రతినిధి )గ్రామాలలో త్రాగునీరు ,డ్రైనేజీలు ,సిసి రోడ్లు మౌనిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, టిడిపి అధికరాల్లోకొస్తే మూడు నెలల్లో సమస్యలను పరిష్కరిస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ (రాము) అన్నారు. నరసరావుపేట నియోజకవర్గం యల్లమంద గ్రామంలో ఏళ్ల తరబడి ప్రజలను వేధిస్తున్న తాగు నీరు, డ్రైనేజీ, రోడ్డు సమస్యలను తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాలంలో పరిష్కరిస్తామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాద్ (రాము) గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మేనిఫెస్టోను నరసరావుపేట ప్రజలకు చేరువ చేసేందుకు నల్లపాటి రాము చేపట్టిన "మార్నింగ్ టీ విత్ నల్లపాటి" కార్యక్రమం శుక్రవారం ఉదయం యల్లమంద గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో అనేక సమస్యల గురించి గ్రామస్తులు నల్లపాటి రాము దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలపై ఆయన స్పందిస్తూ.. గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలైన తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల కల్పనపై వైసీపీ ప్రభుత్వం, స్థానిక వైసీపీ ఎమ్మెల్యే కనీస చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం గెలిచిన మూడు నెలల కాలంలోనే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని భరోసా కల్పించారు. యల్లమంద గ్రామానికి చెందిన షేక్ మేరేబీ (45) అనే దివ్యంగ మహిళ తన పెన్షన్ తొలగించారంటూ నల్లపాటి రాము వద్ద కన్నీటి పర్యంతమైంది. తెలుగుదేశంపార్టీకి ఓటేశాననే ఒకే ఒక్క కారణంతో తనకు పెన్షన్ రానివ్వకుండా చేశారని వాపోయింది. దీనికి సంబంధించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని నల్లపాటి రాము హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలోని ప్రతి గడపకూ వెళ్లి "భవిష్యత్తుకు గ్యారెంటీ" మేనిఫెస్టో లాభాలను, వైసీపీ ప్రభుత్వ అసమర్ధతను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యల్లమంద గ్రామ టీడీపీ అధ్యక్షులు రామకృష్ణ, టీడీపీ నాయకులు యర్రమాసు ప్రసాద్, శివ, నల్లపాటి జగదీష్, కడియాల మోహనరావు, ఆలపాటి శ్రీనివాస్, నల్లపాటి సుబ్బయ్య, సిటీకేబుల్ బాబు, టి.వీరయ్య, ఎం.నాగేశ్వరరావు, సి. హెచ్.రాజేష్, కడియాల రమేష్, ములస శివనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ కు జడ్ ప్లస్ భద్రత కేటాయించాలని డిమాండ్




కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి :స్థానిక కలెక్టరేట్ ఎదుట భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ రాష్ట్ర కన్వీనర్ ఎస్.విజయ భాస్కర్ మాట్లాడుతూ మతోన్మాదంతో బుసలుకొడుతున్న దేశంలో రాజ్యాంగ హక్కులను పరిరక్షణకు మరియు కుల అణిచివేతను వ్యతిరేఖిస్తూ భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ అనతికాలంలోనే దేశ వ్యాప్తంగా దళిత బహుజనులను సంఘటిత పరుస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేఖ విధానాలను వ్యతిరేఖంగా ఉద్యమిస్తున్న తరుణంలో మనువాదంతో కొట్టుమిట్టాడుతున్న బిజెపి పార్టీ ఆజాద్ పోరాటాన్ని జీర్ణించుకోలేక అడ్డదారిలో అంతమొందించాలనే ఉద్దేశంతో కాల్పులకు తెగబడటం సిగ్గుచేటన్నారు.కేంద్ర ప్రభుత్వానికి రాజ్యాంగం పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ కు జడ్ ప్లస్ భద్రత కల్పించాలని,అలాగే కాల్పులకు పాల్పడిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో దేశ వ్యాప్తంగా దేశ వ్యాప్తంగా భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు ఎస్.దినకర్,యం ఎస్ ఎఫ్ రాజు,అమృత్ కుమార్,విజయ్,రాముడు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా ఘరానా దొంగ అరెస్ట్..10 లక్షల సొత్తు రికవరీ.

పొన్నూరు జూన్30 ప్రజా పాలన ప్రతినిధి: చెడు వ్యసనాలకు అలవాటు పడి ఇళ్లల్లో దొంగతనాలు చేస్తూ తనదైన స్టైల్ లో తప్పించుకుంటూ తిరుగుతున్న అంతర్ జిల్లా ఘరానా దొంగను గుంటూరు జిల్లా పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి కటకటాల వెనక్కు పంపించారు. వివరాల్లోకి వెళితే పల్నాడు జిల్లా వినుకొండ పట్టణానికి చెందిన దేవరకొండ రాంబాబు గత నెల5వ తేదీ అర్ధరాత్రి గుంటూరు జిల్లా



పెదకాకాని గ్రామంలోని గౌడ పాలెం కు చెందిన కారంకి హరిబాబు ఇంట్లో తలుపు తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న 80 గ్రాముల బంగారంతో పాటు 70 వేల నగదును అపహరించుకుపోయాడు. బాధితుడు కారంకి హరిబాబు ఫిర్యాదు మేరకు గుంటూరు జిల్లా ఎస్పీ హారిఫ్ ఆఫీజ్ ఆదేశాల మేరకు గుంటూరు అడిషనల్ ఎస్పీ ఏ శ్రీనివాసరావు నేతృత్వంలో మంగళగిరి నార్త్ ఎస్డిపిఓ జె రాంబాబు పర్యవేక్షణలో జిల్లా సిసిఎస్ ఇన్స్పెక్టర్లు బి శ్రీనివాసరావు, వెంకన్న చౌదరి, పెదకాకాని సిఐ బి సురేష్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మూడు బృందాలుగా ఏర్పడి ముద్దాయి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పెదకాకానిలో సీసీ ఫుటేజ్ ఆధారంగా ముద్దాయి కదలికలను పసిగట్టి శుక్రవారం పెదకాకాని మండలం గొల్లమూడి గ్రామం అడ్డరోడ్డు వద్ద అనుమానాస్పదంగా వ్యక్తి తిరుగుతున్నట్టు సమాచారంతో పోలీసు బృందం వెళ్లి అదుపులోకి తీసుకొని విచారించగా అంతర్ జిల్లా దొంగ రాంబాబుగా నిర్ధారించారు. శుక్రవారం పెదకాకాని పోలీస్ స్టేషన్లో అంతర్ జిల్లా దొంగ రాంబాబును విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ దొంగ రాంబాబు పై 100 కేసులు వివిధ జిల్లాలలో నమోదు అయ్యి జైలు శిక్ష అనుభవించినట్లు తెలిపారు.అతని వద్ద నుంచి 10 లక్షల రూపాయలను రికవరీ చేశామన్నారు. త్వరలో కోర్టుకు హాజరు పరుస్తామని పేర్కొన్నారు. అంతర్ జిల్లా దొంగను పట్టుకున్న పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీజ్ అభినందించినట్లు ఆయన తెలిపారు.

## మిగిలిన వున్న. 15.50 సెంట్లు. సుందరమ్మ సత్రం భూములు కు వేలం పాటలు నిర్వహించే వరకూ పోరాటం ఆగదు: కర్నాకుల




ప్రజా పాలన జూన్ 30 గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలో గల సుందరమ్మ సత్రం భూములు వేలం పాటలు నిర్వహించిన నేపద్యం లో రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పేదలు సాధించుకున్న భూములలో ఆంధ్రప్రదేశ్ రైతు–కూలీ సంఘం ఆధ్వర్యంలో విజయోత్సవ సభ జరిగింది.ఈ సభకు సంఘం శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.మీడియ ప్రతినిధులు పాల్గొని, సుందరమ్మ సత్రం భూముల విముక్తి కి కృషి చేసిన రైతు కూలీ సంఘూన్ని ప్రసంసించారు.ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ సుందరమ్మ సత్రం భూములు వేలం పాటలో టెండర్ విధానం పెట్టి పెత్తందారుల కు అనుకూలంగా వ్యవహరించారని ,వారు విమర్సించారు.సుందరమ్మ సత్రం భూములు పెత్తందారుల బంధీ నుండి విముక్తి చేసి, భూములు సాధించుకోవడానికి కృషి చేసిన సంఘ సభ్యులను అభినందించారు. సుందరమ్మ సత్రం భూముల విముక్తి కోసం గత రెండు దశాబ్దాల రైతు కూలీ సంఘం వివిధ రూపాల్లో సాగిన పోరాటాల ను క్రియాశీలకంగా ప్రచారం చేసి కృషి చేసిన మీడియా ప్రతినిధులను ,ఏపీ ఆర్ సి ఎస్ తరుఫున అభినందించారు. సుందరమ్మ సత్రం భూముల లో ఇంకా య..15.50సె..భూమి వేలం పాటలు నిర్వహించవలసి వుందనీ , తక్షణమే ఆ భూములకు వేలం పాటలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వేలం పాటలు నిర్వహించే వరకూ పోరాడతామని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలోఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం నాయకులు రైతు కూలీలు తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలల్లో కాంప్లెక్స్ సమావేశాలు



పొన్నూరు జూన్30( ప్రజా పాలన ప్రతినిధి) :ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధిని మెరుగుపరిచేందుకు పాఠశాల స్థాయి ఉపాధ్యాయులకు విద్య నైపుణ్యాం శిక్షణ కాంప్లెక్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా శుక్రవారం పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నూరు మండల ఎంఈఓ - 2 శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడుతూ సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయుల నైపుణ్యాభివృద్ధి పై సూచనలు, సలహాలు కార్యక్రమంలో వివరించారు. విద్యార్థి విద్యా సామర్ధ్యాన్నిఅవగాహన చేసుకుని సులువైన పద్ధతిలో బోధన చేయాలని సూచించారు. సబ్జెక్టులు వారిగా ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన


## సంపాదకీయం

**శనివారం 01, జులై 2023**

### మీ అభివృద్ధి గొప్పలపై మీకే నమ్మకం లేదా..?

గతవారంలో ములుగు జిల్లా తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆగస్టు 2022లో నమోదు చేసిన ఒక కేసులో ప్రొ. హరగోపాల్, ప్రొ. పద్మజా షాలను కూడా ఊపా చట్టం కింద ఆరోపితులుగా చేర్చడంతో యావత్తు తెలుగు సమాజం నివ్వెరపోయింది. కేసీఆర్ ప్రభుత్వం ప్రొ. హరగోపాల్, పద్మజా షాల మీద కూడా ఊపా కింద కేసు పెట్టేంతగా సాహసిస్తుందనీ, బరితెగిస్తుందనీ ఊహించకపోవడం వల్ల కలిగిన ఆశ్చర్యం అది. మీడియాలోనూ ఇతరత్రా వచ్చిన నిరసన వల్ల, సమీప భవిష్యత్తులోనే ఎన్నికలు కూడా ఉండటం వల్ల కేసీఆర్ వీళ్ళ మీద కేసును ఉపసంహరించుకోవాలని ఆదేశించాడు. తగిన సాక్ష్యాధారాలు కూడా లేనందువల్ల వీరి పేర్లను, మరో నలుగురి పేర్లను ఎఫ్ఐఆర్ నుంచి తొలగించాలని కోర్టులో మెమో సమర్పిస్తామని ములుగు ఎస్పీ ప్రకటించారు. మావోయిస్టులతో జరిగిన ఎన్‌కౌంటర్ స్థలంలో వీళ్ళ పేర్లు దొరికాయని పోలీసుల ఆరోపణ. ఎవరో పారేసుకున్నారని చెబుతున్న కాగితాల్లో పేర్లు ఉన్నాయన్న ఆరోపణతో 152 మంది మీద కేసులు నమోదు చేయడం ఎంత దుర్మార్గమో పౌర సమాజం ఆలోచించాలి. ఈ తరహా కేసులలో మొదటిది సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ములుగులో 2016లో దాఖలు చేసిన కేసు. అందులో ప్రధానమైన ప్రముఖ ముద్దాయిగా ప్రొ. కాశీంను చేర్చారు. 2019లో ఈ కేసులో కాశీంను అరెస్టు చేశారు. తరువాత ఈ కేసులో ఇప్పటికి 59మందిని చేర్చారు. పోలీసులు ఎంత యాంత్రికంగా కేసులు నమోదు చేస్తున్నారంటే, ఈ కేసు నమోదయ్యేనాటికి ఈ వ్యాసకర్త ఆరున్నరేళ్ళుగా జైలులో ఉన్నాడు. కనీసం ఆ వాస్తవాన్ని కూడా చెక్ చేసుకోకుండా ఏదో ఒక కేసులో ఇరికించే ప్రయత్నంలో భాగంగా ఈ కేసును కూడా వ్యాసకర్తపై పెట్టారు. ఇందులో కూడా పౌర హక్కుల సంఘం, విరసం, మహిళా సంఘం, కుల నిర్మూలనా పోరాట సమితి, విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ కార్మిక సంఘాలకు చెందిన నాయకుల మీదనే గాక దశరథ్, రఘునాథ్, చిక్కుడు ప్రభాకర్ వంటి సీనియర్ వకీళ్లతో సహా పదిమంది దాకా వకీళ్లపై ఈ కేసులో ముద్దాయిలుగా చార్జిషీట్ దాఖలు చేసి ఈ మధ్యనే విచారణ ప్రారంభించారు. 2018లో చర్ల పిఎస్‌లో క్రైమ్ నంబర్ 86 (ఇందులో 12 ప్రజా సంఘాల నుంచి 24 మందిని ముద్దాయిలుగా చేర్చారు)బీ 2019లో చర్ల పిఎస్‌లో క్రైమ్ నంబర్ 101, 105 (ఇందులో 45 మందిని అరెస్టు చేయగా 80 మందిని ఇప్పటికి ముద్దాయిలుగా చేర్చారు)బీ 2019లోనే ఎల్.బి.నగర్ పిఎస్‌లో క్రైమ్ నంబర్ 1275 (ఇందులో నర్ల రవి, అనురాధల ఇంటిపై రెయిడ్ చేసి ఒక కుట్ర కేసును బనాయించారు. ఉదయం ఆరు గంటల లోగానే సోదాలు నిర్వహించడం మొదలు పెట్టారు కానీ, తాము తెచ్చిన పుస్తకాలు, పెన్ డ్రైవ్ వంటివి ఇంట్లో ఉంచి ఆ తరువాత అధికారికంగా 12 గంటల నుండి సోదా నిర్వహించినట్టు, తామే తెచ్చి పెట్టిన మావోయిస్టు సాహిత్యం దొరికినట్టు, కాశీం, వేణుగోపాల్‌తో సహా ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి ఆ తరువాత మరో 86 మందిని ఇందులో చేర్చారు. చార్జ్ షీట్ దాఖలు చేసేనాటికి ఇంకా ఎందరిని చేరుస్తారో తెలియదు)బీ గద్వాల పిఎస్‌లో క్రైమ్ నంబర్ 191 (ఇందులో ఇప్పటికి 37 మందిని ముద్దాయిలుగా చేర్చారు)బీ చిక్కడపల్లి పిఎస్‌లో క్రైమ్ నంబర్ 359, 360బీ 2020లో వెంకటాపురం పిఎస్‌లో క్రైమ్ నంబర్ 21బీ తాడ్వాయి పిఎస్‌లో క్రైమ్ నంబర్ 169బీ 2022లో తాడ్వాయి పిఎస్‌లో క్రైమ్ నంబర్ 152 రిజిస్టర్ చేసి 152 మందిని ముద్దాయిలుగా చేర్చారు. ఇవన్నీ ఊపా చట్టం కింద నమోదు చేసిన కేసులు. ప్రొ. హరగోపాల్‌పై నమోదు చేసిన కేసు ఈ చివరి కేసే. వీరి పేర్లు మాత్రమే ప్రముఖంగా బయటకు వచ్చాయి కానీ, భీమా కోరేగాం కేసులో నాలుగేళ్ళ పాటు జైలులో ఉండి బయటకు వచ్చిన సుధా భరద్వాజ్‌ను, ఇప్పటికీ అదే కేసులో జైలులో అయిదేళ్లుగా ఉన్న లాయర్ సురేందర్ గడ్లింగ్, వెర్నన్ గొంజాల్వెస్, అరుణ్ ఫెరేరాల పేర్లను కూడా చేర్చారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన అమర్‌నాథ్ పాండే, ఝార?ండ్‌కు చెందిన శివప్రసాద్ సింగ్ అనే లాయర్లను కూడా ఇందులో చేర్చారు. సుదూర ప్రాంతాల్లో అక్రమ కేసుల్లో ఇరికించి కనీసం లాయర్లుగా కూడా పనిచేయనివ్వని దుర్మార్గానికి పాల్పడుతున్నది దేశంలో కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే. ఈ కేసులన్నింటిలోనూ ఒకటే పద్ధతి. ఎక్కడో ఎవరినో అరెస్టు చేయడం, ఫలానా వారికి మావోయిస్టులతో సంబంధం ఉందని వారు చెప్పారనే పేరుతో కొంతమంది మీద కేసు నమోదు చేయడం. ఆ తరువాత ఇట్లా కేసు నమోదు చేసిన వారిని అరెస్టు చేసి మళ్ళీ వారు చెప్పారనే పేరుతో మరి కొందరి పేర్లను నమోదు చేయడం. ఇట్లా అరెస్టయినవారు చెప్పినట్లు పోలీసులు రాస్తున్న కన్ఫెషన్లు (ఒప్పుకోలు పత్రాలు) అన్నీ నిజానికి పోలీసులు రాస్తున్నవే తప్ప, ఆ 'ముద్దాయిలు' చెబుతున్నవేమీ కాదు. ఈ వ్యాసకర్త స్వీయ అనుభవంలోని విషయమే ఇది. ఈ కేసులన్నీ కేంద్ర, రాష్ట్ర స్పెషల్ బ్రాంచ్ పోలీసు సంస్థల ఆదేశాల మేరకు నమోదు చేస్తున్నారు. ఏ పోలీస్ స్టేషన్లలోనైతే ఈ కేసులను నమోదు చేయిస్తున్నారో ఆ పోలీస్ స్టేషన్ల అధికారులను 'ఎందుకు మాపై ఇట్లా కేసులు నమోదు పెడుతున్నారు, మేము ఈ ప్రాంతానికి కూడా ఎప్పుడూ వచ్చిన వాళ్ళం కాదు కదా' అంటే 'ఏమో సార్, మాకు పై నుంచి వచ్చిన ఆదేశాలు, మాకు కూడా ఏమీ తెలియదు', అనే జవాబులు వస్తున్నాయి. అన్నీ కుట్ర కేసులే. మావోయిస్టు పార్టీ నాయకుల సలహా, సూచనల మేరకు ఫాసిస్టు వ్యతిరేక సంఘంలోనో, ఇతర ప్రజా సంఘాలలోనో పని చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్ర పన్నుతున్నారనేదే వీరిపై ఆరోపణ. కొద్ది మంది విద్యార్థి యువజనులను మినహాయిస్తే ఈ ముద్దాయిలందరూ యాభైలు, అరవైల వయసుకు దగ్గర పడినవారే. కొన్ని దశాబ్దాలుగా వీరంతా విభిన్న రంగాలలో ప్రజా సమస్యల మీద పోరాడుతున్నవారే. తెలంగాణ సాధన ఉద్యమంలో అత్యంత క్రియాశీలకంగా పాల్గొన్నవారే. భౌగోళిక తెలంగాణను సాధించుకున్నంత మాత్రాన సరిపోదు, తెలంగాణలో ప్రజాస్వామ్యం కూడా నెలకొనాలి అనే లక్ష్యంతో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గొంతెత్తడమే కాక, దేశంలో రోజు రోజుకూ పెరిగిపోతున్న హిందూత్వ మనువాద ఫాసిస్టు విధానాలకు, ధోరణులకు వ్యతిరేకంగా తమ కలాలను, గళాలను విప్పి పని చేస్తున్నవారే. వారి పైనేగాక, వారి పక్షాన పని చేస్తున్న న్యాయవాదులను కూడా ఈ కేసులలో ఇరికిస్తున్నారు. 'మావోయిస్టు రాజకీయాలే నా రాజకీయాలు' అనీ, పౌరహక్కుల సంఘానికి అధ్యక్షుడు కావడమే నాకు రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం కన్నా గౌరవ ప్రదమైన విషయమనీ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రకటించిన కేసీఆర్, ప్రభుత్వాధినేత అయిన తరువాత పార్లమెంటరీ ప్రతిపక్ష పార్టీల కార్యకలాపాలను కూడా సహించకుండా ఎటువంటి నిరసనలను సహించననే ధోరణిలో 'ధర్నా చౌక్'ను కూడా రద్దు చేయడంతో పాటు, పై రకాల కుట్ర కేసులకు తెర తీసాడు. గతంలో అతి క్రూర నిర్బంధం అమలవుతున్నది అనుకున్న కాలంలో కూడా పౌర హక్కుల సంఘాన్ని, మహిళా సంఘాన్ని నిషేధించలేదు కానీ కేసీఆర్ ప్రభుత్వం నిషేధించింది. ఇప్పుడు గతంలో ఎన్నడూ లేని విధంగా మూకుమ్మడిగా యాభై నుంచి నూట యాభై మంది దాకా ప్రజాసంఘ నాయకులను క్రూరమైన ఊపా చట్టం, దేశ ద్రోహ చట్టాల కింద కుట్ర కేసులలో ఇరికించి వేధిస్తున్నారు.

# ఓట్ల కోసం బిజెపి హిందూత్వ కార్డు



వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలలో విజయం సాధించడం కష్టమని నరేంద్ర మోడీకి, బిజెపి కి బాగానే అర్థమవుతున్నది. గత రెండు మూడు నెలలుగా చోటుచేసుకున్న ఘటనలు అందుకు నిదర్శనం. పుల్వామా ఘటనపై మాజీ గవర్నర్, బిజెపి జాతీయ ఆఫీస్ బేరర్ సత్యపాల్ మాలిక్ వెల్లడించిన అంశాలను మొదలుకొని...ప్రభుత్వాన్ని విమర్శించేవారి ఖాతాలను బ్లాక్ చేయని పక్షంలో ట్విటర్‌ను మూసేస్తామని మోడీ ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడిందన్న వార్తల వరకు ... ఇదే అంశాన్ని తెలియచేస్తున్నాయి. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో ఘోర పరాజయం తన విజయాన్ని పునరావృతం చేయగలదన్న బిజెపి విశ్వాసాన్ని దెబ్బతీసింది. అందుకే వచ్చే ఎన్నికల్లో బిజెపి పెద్దఎత్తున మతం పేరుతో ప్రజలను చీల్చేందుకు ప్రయత్నిస్తుందని పలువురు రాజకీయ పరిశీలకులు, నేతలు అంచనా వేస్తున్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఘటనలు వారు వేసిన అంచనా నిజమేనని నిరూపిస్తున్నాయి. ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, బీహార్‌లలో మతపరమైన ఉద్రిక్తతలను సృష్టించి, ప్రజలలో చీలికలు పెంచేందుకు ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి నాయకత్వం ప్రయత్నిస్తున్నాయి.

వచ్చే లోక్‌సభ ఎన్నికలలో గెలవడానికి మతపరమైన ఉద్రిక్తతలు రెచ్చగొట్టడం మినహా మరో మార్గం లేదన్న నిర్ణయానికి ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి వచ్చాయని అర్థంచేసుకోవాలి. మోడీ బొమ్మతో మాత్రమే లోక్‌సభ ఎన్నికల్లో గెలవలేమని, కొత్త వ్యూహాలు అవసరమని ఆర్‌ఎస్‌ఎస్ దినపత్రిక 'ఆర్గనైజర్' పేర్కొనడాన్ని మరచిపోరాదు. అంటే ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలు ఉద్దేశపూర్వకంగానే మత ఘర్షణలు, అల్లర్లు సృష్టిస్తున్నాయని అర్థంచేసుకోవాలి. ఉత్తరప్రదేశ్ లోని ముజఫర్‌నగర్‌లో మాదిరిగా పెద్ద ఎత్తున మత ఘర్షణలుగా కాకుండా...చిన్న చిన్న మత ఘర్షణలను వ్యాప్తి చేసి జనాభాను మత ప్రాతిపదికన విభజించి మెజారిటీ హిందూ ఓట్లను కూడగట్టాలన్నది బిజెపి పన్నాగం. ఉత్తరాఖండ్‌లో గత రెండు వారాలుగా జరుగుతున్న సంఘటనలు భారత రాజ్యాంగానికి, అందులో పేర్కొన్న లౌకికవాదానికి, ప్రజాస్వామ్యానికి, స్వేచ్ఛకు విరుద్ధమైనవి. పద్నాలుగేళ్ల హిందూ బాలిక కిడ్నాప్‌తో కేసు మొదలైంది. బాలికను కిడ్నాప్ చేసిన మోటార్ సైకిల్ మెకానిక్ జితేంద్ర సైనీని, పురోలా వ్యాపారి ఉబైద్ ఖాన్‌ను అరెస్టు చేశారు. ఈ ఘటనను 'లవ్ జిహాద్'గా చిత్రీకరించి పురోలా లోని సంఘ్‌పరివార్ శక్తులు ముస్లింల వేట ప్రారంభించాయి. బాలికను అపహరించేందుకు ప్రయత్నించిన ఇద్దరు యువకుల్లో ఒకరు హిందువు అయినప్పటికీ 'లవ్ జిహాద్'గా వర్గీకరించి రాజకీయ లబ్ధి పొందేందుకు సంఘ్ పరివార్ ప్రయత్నిస్తోంది.

'ముస్లింలు లేని ఉత్తరాఖండ్' అనే అత్యంత ప్రమాదకరమైన నినాదాన్ని ఇక్కడి సంఘ్ పరివార్ లేవనెత్తుతోంది. ఇక్కడ లవ్ జిహాద్‌ను 'వాణిజ్య జిహాద్'గా ప్రచారం చేస్తోంది. వ్యాపార రంగంలో హిందువులు మాత్రమే సరిపోతారు, ముస్లింలు లేదా ఇతర మతాల వారు అవసరం లేదనే నినాదం ఉత్తరాఖండ్ నుండి వస్తోంది.

రాజధాని డెహ్రాడూన్ నుండి 140 కి.మీ దూరంలో ఉత్తర కాశీకి సమీపంలో ఉన్న ఒక చిన్న పట్టణం పురోలా. ఇది కేవలం 5000 మంది జనాభా ఉన్న నగర పంచాయతీ. ఇక్కడ దాదాపు 650-700 చిన్న, పెద్ద దుకాణాలు ఉన్నాయి. వాటిలో 45 మాత్రమే ముస్లింలవి. ఇక్కడ ముస్లింలు 200 లోపే ఉన్నారు. ప్రస్తుతం వారిని ఖాళీ చేయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. వీరిలో ఎక్కువ మంది యాభై ఏళ్లకు పైగా అక్కడే నివసిస్తున్నారు. 'దేవభూమి రక్షా అభియాన్' అనే హిందూత్వ సంస్థ ఈ నెల పదిహేనవ తేదీలోగా ముస్లిం వ్యాపారస్తులందరినీ ఖాళీ చేయాలని నోటీసు జారీ చేసింది. 42 మంది ఇప్పటికే ఖాళీ చేశారు. ఏడుగురైతే అన్నీ సర్దుకుని పురోలా నగరానికి వీడ్కోలు పలికినట్లు మీడియా కథనాలు చెబుతున్నాయి. మరికొందరు డెహ్రాడూన్, సమీప పట్టణాల్లోని బంధువుల ఇళ్లలో భయంతో జీవిస్తున్నారు. ముస్లిం దుకాణాలపై నల్ల గీతలతో గుర్తించి సోదాలు చేసి ధ్వంసం చేసినట్లు నివేదికలు ఉన్నాయి. ఇతర మతాల వారు బిజెపి తో అంటకాగితే సంఘ్ పరివార్ దాడుల నుంచి తప్పించుకోవచ్చని ఎవరూ అనుకోవద్దన్న సందేశాన్ని కూడా ఉత్తరాఖండ్ పంపుతోంది. 2017లో బిజెపి అధికారంలోకి రాగానే పురోలాలో బట్టల వ్యాపారి సాహిద్ మాలిక్ బిజెపిలో చేరారు. బిజెపి మైనారిటీ మోర్చా నాయకుడయ్యాడు. అయితే, సంఘ్ పరివార్ ముస్లిం వ్యాపారులను ఖాళీ చేయించాలని నిర్ణయించినప్పుడు, సాహిద్ మాలిక్ ప్రాణాలను కాపాడుకోవడానికి తన దుకాణాన్ని మూసివేసి పురోలా నుండి పారిపోవాల్సి చ్చింది. మణిపూర్‌లో క్రైస్తవ బిజెపి మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లకు సంఘ్ పరివారీయులే నిప్పు పెట్టారు. కేరళలో బిజెపి కి దగ్గరవ్వాలని తహతహలాడుతున్న వారికి ఇది గుణపాఠం కావాలి.

బిజెపి చర్యలను వ్యతిరేకిస్తే ముస్లింలకు అనుకూలమన్న అపవాదును మోయాల్సి వస్తుందని కాంగ్రెస్ నేతలు మౌనంగా ఉంటున్నారని 'న్యూస్ క్లిక్' వార్తా కథనం పేర్కొంది. పురోలా లోని ముస్లిం వ్యాపారులను తొలగించడానికి సంబంధించి కాంగ్రెస్ ఏమాత్రం స్పందించలేదని ఆ కథనం చెబుతోంది. ఉత్తరాఖండ్‌లో 'లవ్ జిహాద్', 'ట్రేడ్ జిహాద్' మాత్రమే కాకుండా 'మజర్ జిహాద్' (ల్యాండ్ జిహాద్) కూడా మొదలైంది. ఇప్పటికే 325 మసీదులను అనధికార భూమిలో ఏర్పాటు చేశారంటూ బుల్డోజర్లతో కూల్చివేశారు. వెయ్యికి పైగా అక్రమ మసీదులు ఉన్నాయని, వాటిని కూల్చివేస్తామని బిజెపి ప్రభుత్వం చెబుతోంది. అంటే రాష్ట్రంలో ముస్లింలు ఏ విధంగానూ జీవించలేని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ హయాంలోనే ఈ అక్రమ మసీదులు వచ్చాయని బిజెపి ఆరోపిస్తోంది. అయితే దీనిపై స్పందించేందుకు కూడా కాంగ్రెస్ సిద్ధంగా లేదు. ఇది కాంగ్రెస్ మెతక హిందుత్వ ధోరణిని తెలియజేస్తోంది. గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల మాదిరిగానే ఉత్తరాఖండ్ కూడా హిందూ మత ప్రయోగశాలగా మారుతోంది. 2024లో మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే హిందూ రాష్ట్ర ప్రకటన ఉంటుందనడానికి ఇదొక స్పష్టమైన సంకేతం.

మహారాష్ట్రలో కూడా ఆర్‌ఎస్‌ఎస్-బిజెపి గ్రూపు ఉద్దేశపూర్వకంగానే మత ఘర్షణలు సృష్టిస్తోంది. ఔరంగజేబు, టిప్పు సుల్తాన్‌లను కొనియాడుతూ కొందరు సోషల్ మీడియాలో చేసిన పోస్ట్‌లను సాకుగా చూపి కొల్హాపూర్, బీడ్, అహ్మద్‌నగర్‌లలో మతపరమైన ఉద్రిక్తతలు సృష్టించాయి. మూడు నెలల్లో ఎనిమిది నగరాల్లో మత ఘర్షణలు జరిగాయి. మరోవైపు ఇలాంటి విధ్వంసాలను అరికట్టాల్సిన ప్రభుత్వం ప్రజలను వీధిన పడేస్తూ ఉద్రిక్తతలను పెంచే ప్రయత్నం చేస్తోంది. మహారాష్ట్ర హోం శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న దేవేంద్ర ఫడ్నవిస్ ప్రకటనను దీనికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. రాష్ట్రంలో అల్లర్ల వాతావరణం నెలకొనడానికి కారణం ఔరంగజేబు వారసులు ఇంకా ఇక్కడ వుండడమేనని ఫడ్నవిస్ పేర్కొన్నారు. దీనినిబట్టి అల్లర్లు సృష్టించేందుకు సంఘ్ పరివార్ పన్నిన పథకమే ఇదని రుజువైంది.

'గత కొన్ని నెలలుగా రాష్ట్రంలో జరుగుతున్న అనేక సంఘటనలు మతతత్వ దూకుడును మరింతగా ఉధృతం చేసేందుకు ఒక పథకం ప్రకారం ప్రయత్నిస్తున్నట్టుగా వుందని ఈ నెల 12వ తేదీన 'ది హిందూ' దినపత్రిక మొదటి పేజీలో రాసిన ప్రత్యేక కథనంలో పేర్కొంది. చిన్నచిన్న ఘటనలను ప్రస్తావిస్తూ సామాన్యుల జీవనం అగమ్యగోచరంగా మార్చే యత్నాలు జరుగుతున్నాయని ఆ పత్రిక పేర్కొంది. బిజెపి-షిండే గ్రూపు శివసేన ప్రభుత్వానికి కాంగ్రెస్-ఎన్‌సిపి-ఉద్ధవ్ శివసేన కూటమి నుంచి గట్టి సవాలు ఎదురవుతోంది. మతపరమైన ఉద్రిక్తతలను సృష్టించడానికిది సులభమైన మార్గమిది. బీహార్ లోనూ బిజెపి ఇదే తరహాలో ప్రయత్నాలు ప్రారంభించింది. అయితే, ఉత్తరాఖండ్‌లో మాదిరిగా మహారాష్ట్రలో విజయం సాధించలేదు. కేరళలో కూడా ఆ విధమైన ఎత్తుగడలను నిరోధించేందుకు అప్రమత్తంగా వుండాల్సిన అవసరముంది.

# ప్రభుత్వ బీమా రంగ పరిరక్షణే లక్ష్యంగా....

ఏఐఐఇఏ గత ఏడు దశాబ్దాలుగా సైద్ధాంతిక పునాదితో ఇన్సూరెన్స్ ఉద్యోగుల ఉద్యమాన్ని ప్రజాఉద్యమంతో అనుసంధానం చేస్తూ, ఎదురైన సవాళ్ళను అధిగమిస్తూ ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తన పోరాటాన్ని కొనసాగించటం, ఎల్‌ఐసిలో వాటాల ఉపసంహరణ కాకుండా కాపాడుకోవడం, పాలసీదారుల ప్రయోజనాలను ఎల్‌ఐసి సంరక్షిస్తుందని భరోసా ఇవ్వడం, వారి ప్రయోజనాల పరిరక్షణకు ట్రేడ్ యూనియన్ ఉద్యమ ప్రస్థానాన్ని కొనసాగించడం ఏఐఐఇఏ నేటి లక్ష్యంగా వుంది. 'ఒంటరితనం నుండి సంఘటిత దిశగా' అనే నినాదంతో 'ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్' (ఏఐఐఇఏ) 1951 జులై 1వ తేదీన ఆవిర్భవించింది. ఇన్సూరెన్స్ రంగ జాతీయీకరణ కోరుతూ మొదటి సమావేశంలోనే తీర్మానాన్ని ఆమోదించి...ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలను అన్నింటిని కలిపి జాతీయీకరణ చేసి 'లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా'గా ఏర్పాటు చేసేలా పోరాడిన చైతన్యపూరిత చరిత్ర 'ఏఐఐఇఏ'ది. ఈ జనవరిలో కలకత్తాలో జరిగిన ఏఐఐఇఏ జాతీయ మహాసభలో సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి కాఎం తపన్‌సేన్ సందేశమిస్తూ... జీతభత్యాల గురించి, ఉద్యోగ భద్రత గురించి చర్చించుకోవడం సాధారణంగా మహాసభలలో జరుగుతుంటుంది. కానీ, సామాజిక స్పృహగల ఒక సంఘంగా సమాజంలోని రుగ్మతలకు కారణాలను చర్చించి వాటిని నివారించేం దుకు అన్ని వర్గాలతో కలిసి ఏ విధంగా పోరాటం చేయాలో చర్చించటం ఏఐఐఇఏ విశిష్టత' అని పేర్కొనటం గమనార్హం. ఏఐఐఇఏ తొమ్మిదవ మహాసభ 1978లో కలకత్తాలో జరిగినప్పుడు సోషలిజం స్థాపనే మన లక్ష్యమనే తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించిన చరిత్రాత్మక నేపథ్యం వుంది. అప్పటి ఎమర్జెన్సీకి కారణమైన ఇందిరా గాంధీ ప్రభుత్వానికి దేశ ప్రజలు చరమగీతం పాడి దేశ ప్రజాస్వామ్యంపై నమ్మకం, విశ్వాసం పాదుగొల్పిన గొప్ప సందర్భమది. ఎల్‌ఐసిని ఐదు ముక్కలుగా విభజన చేయాలన్న బిల్లుకు వ్యతిరేకంగా ఏఐఐఇఏ సాగించిన పోరాటాన్ని పార్లమెంట్‌లో ప్రతిబింబించేలా వామపక్షాలు గొప్ప కృషి చేశాయి. ఏఐఐఇఏ సంయుక్త కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన కాఎం సునీల్ మైత్రా అప్పటి పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. నాటి ప్రధాని రాజీవ్ గాంధీని కలిసి ఎల్‌ఐసి విభజన బిల్లు దేశ సమగ్రతకు ఏ విధంగా విఘాతం కలిగిస్తుందో వివరించి ఆ బిల్లును పార్లమెంట్ నుంచి విరమించుకునేలా చేయడం యూనియన్ పోరాట ప్రస్థానంలో మరొక ముఖ్య ఘట్టం. జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని పరిరక్షించటానికి ఏఐఐఇఏ ఏడు దశాబ్దాలుగా నిరంతర పోరాటాన్ని కొనసాగించింది. 'ప్రజల సొమ్ము ప్రజల శ్రేయస్సు కోసమే' అనే ఇన్సూరెన్స్ జాతీయీకరణ లక్ష్యాల సాధన కోసం ప్రచార, పోరాట కార్యాచరణతో నిరంతరం సైద్ధాంతిక నిబద్ధతతో పయనించింది. ఎమర్జెన్సీ కాలంలోనే ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు గొంతెత్తి నినదించింది. ఎల్‌ఐసిని 5 స్వతంత్ర ప్రతిపత్తిగల కార్పొరేషన్‌గా విభజించాలన్న నాటి ప్రభుత్వ ప్రయత్నాలకు, మల్హోత్రా కమిటీ, బీమా రంగ సంస్కరణలు, ప్రైవేటీకరణ వంటి అంశాలకు వ్యతిరేకంగా కోటి యాభై లక్షల సంతకాల సేకరణతో విస్తృత ప్రజాభిప్రాయాన్ని కూడగట్టింది. బీమా రంగ ప్రైవేటీకరణ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా 'పీపుల్స్ పిటిషన్' పేరుతో వాటిని పార్లమెంట్‌కు సమర్పించడం వంటి ప్రచార ఆందోళనా ఉద్యమాలను చేపట్టింది. ఎల్‌ఐసి, ఇన్సూరెన్స్ చట్టసవరణ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీల పార్లమెంట్ సభ్యులను కలిసి వివరించి పార్లమెంట్‌లో అనేక సార్లు జాతీయ ఇన్సూరెన్స్ రంగ పరిరక్షణ కోసం చర్చ జరిగేలా కృషి చేసింది. ప్రభుత్వం చేపడుతున్న ప్రైవేటీకరణ విధానాలపై జాతీయ కార్మిక సంఘాలతో కలిసి సమ్మెలలో పాల్గొని సమర శంఖం పూరించింది. దీంతోపాటు వేతన సవరణలు, పెన్షన్ సాధనతో సహా అనేక సౌకర్యాలు, సదుపాయాలను సాధించి మెజారిటీ ఉద్యోగుల మన్ననలు పొందింది. ఎల్‌ఐసి, జాతీయ సాధారణ బీమా పరిశ్రమల వ్యవస్థాగత లక్ష్యాలను పరిరక్షించడం, విశాల ఉద్యోగుల ఐక్యతను కాపాడడం, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల పోటీని ఎదుర్కొని సంస్థను మార్కెట్ లీడర్‌గా నిలపడం, ప్రభుత్వ ప్రైవేటీకరణ, డిజిన్వెస్ట్‌మెంట్ విధాన ప్రభావం నుంచి జాతీయ బీమా రంగాన్ని కాపాడుకోవడం, ఎల్‌ఐసి-ఐపీఓ అనంతర పరిణామాలపై పట్టాదారులకు భరోసా కల్పించడం వంటి అనేక రూపాలలో నేడు ఏఐఐఇఏ బహుముఖ సవాళ్ళను ఎదుర్కొంటోంది. ప్రస్తుత సవాళ్ళు గతంలో ఎదుర్కొన్న వాటి కంటే పెద్దవి. ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల ప్రభావమే ఇందుకు కారణం. ప్రజాస్వామిక భిన్నాభిప్రాయాన్ని, ప్రశ్నించే తత్వాన్ని ఆహ్వానించే పరిస్థితి కూడా నేడు లేదు. ఏఐఐఇఏ గత ఏడు దశాబ్దాలుగా సైద్ధాంతిక పునాదితో ఇన్సూరెన్స్ ఉద్యోగుల ఉద్యమాన్ని ప్రజాఉద్యమంతో అనుసంధానం చేస్తూ ఎదురైన సవాళ్ళను అధిగమిస్తూ ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తన పోరాటాన్ని కొనసాగించటం, ఎల్‌ఐసిలో వాటాల ఉపసంహరణ కాకుండా కాపాడుకోవడం, పాలసీదారుల ప్రయోజనాలను ఎల్‌ఐసి సంరక్షిస్తుందని భరోసా ఇవ్వడం, వారి ప్రయోజనాల పరిరక్షణకు ట్రేడ్ యూనియన్ ఉద్యమ ప్రస్థానాన్ని కొనసాగించడం ఏఐఐఇఏ నేటి లక్ష్యంగా వుంది. పాలక వర్గాల మతతత్వ, విచ్ఛిన్నకర పోకడలను, కార్మిక చట్టాల మార్పుల వంటి విధానాలను తిప్పికొట్టాలి. ఇన్సూరెన్స్ పరిశ్రమలో ఉద్యోగుల ఐక్యతకే పరిమితం కాక, విశాల కార్మిక వర్గ ఐక్యత-నిర్మాణం కోసం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలి. ఈ లక్ష్యాల సాధనకు ఏఐఐఇఏ 73వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పునరంకిత మవ్వడం దేశవ్యాప్తంగా ఇన్సూరెన్స్ ఉద్యోగుల నేటి కర్తవ్యం.

## పాఠశాలను పరిశీలించిన మండల విద్యాశాఖ అధికా రి బాలాజీ నాయక్



కంచికచర్ల జూన్ 30 ప్రజాపాలన ప్రతినిధి.మండల ప రిధిలోని పలు పాఠశాలలను మండల విద్యాశాఖ అ ధికారి బాలాజీ శుక్రవారం పరిశీలించారు. ప్రధమంగా ఇంద్ర కాలనీలోని మండల ప్రైమరీ పాఠశాలను సంద ర్శించి పిల్లల హాజరు వివరాలు తెలుసుకున్నారు. త దుపరి డివిఆర్ కాలనీ నందు అప్పర్ ప్రైమరీ పాఠ శాలను సందర్శించి పాఠశాల యొక్క స్థితిగతులు తె లుసుకున్నారు. అక్కడనుండి గొట్టుముక్కల ఎస్సీ కాలనీ నందు పాఠశాలకు చేరుకుని విద్యార్థుల హాజ రు పై ఆరా తీశారు. విద్యార్థుల హాజరు మెరుగుపడా లని ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చేలా చూడాలని ఆ యన తెలిపారు. జగనన్న విద్యా కానుక కిట్లు పరిశీ లించి ప్రతి పిల్లవాడికి కిట్లు అందేలా చూడాలని ఆ యన అన్నారు. నాడు నేడు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. మధ్యా హ్న భోజనాన్ని పరిశీలించి హాజరు రిజిస్టర్ తప్పనిస రిగా ఉండాలని మెనూ తప్పనిసరిగా పాటించాలని కోరారు.

## గంజాయి సేవించడం వలన కలిగే దుష్పరిణామాలు గురించి, ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన సదస్సు నిర్వహించిన బందరు డి ఏస్ పి వై.మాధవ రెడ్డి



మచిలీపట్నం జూన్ 30: ప్రజాపాలన కృష్ణ జిల్లా ఎస్ పి పి. జాషువా ఆదేశాల మేరకు బందరు డిఎస్పి మాధవ రెడ్డి శుక్రవారం ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి, గంజాయి సేవించడం వలన కలిగే దుష్పరిణామాలు గురించి మచిలీపట్నం ఆర్ కె జూనియర్ కాలేజ్, ఎస్ ఎస్ ఆర్ డిగ్రీ కాలేజ్ లో విద్యార్థులను ఉద్దేశించి "మాదక ద్రవ్యాల వాడకం వద్దు ఉ జ్వల భవిష్యత్తు ముద్దు" అంటూ విద్యార్థులకు గంజాయి సేవించదమ వలన కలిగే పరిణామాలపై అవగాహన సదస్సు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎస్పీ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల తల్లితండ్రులు అందరూ కలిసి ఈ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల జోలికి పోయి ఎన్నోకలలతో కళాశాలలో అడుగుపెట్టిన మీ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న ఆశలను కూల్చివేయొద్దని అన్నారు. వాహనదార్లు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, హెల్మెట్ ధరించి వాగనలను నడపలని సూచనలు చేసినారు. ఈ అవగాహన కార్యక్రమంలో డిఎస్పీ తోపాటు చిలకలపూడి సి.ఐ రాజశేకర్ , ఆర్.పేట. సి.ఐ రవికుమార్ మరియు కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెదపట్నం గ్రామ పంచాయతీలోని ఎంపీపీ స్కూల్ లో విద్యార్దులకు నోట్స్ పుస్తకాలు పెన్నులు పంపిణీ



మచిలీపట్నం రూరల్ జూన్ 30: ప్రజా పాలన మాజీ మంత్రి పేర్ని నాని సూచన లతో శుక్రవారం ఎంపీపీ పెద పట్నం దళిత వాడ స్కూల్ నందు చదు వుచున్న విద్యా ర్థులకు సర్పంచ్ అనూష రాజు ఆలోచనతో ప్ర భుత్వం జగనన్న విద్యా కానుక ద్వారా పాఠ్య పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది .సర్పంచ్ అనూష రాజు , ఏ విద్యార్ది నోట్ పుస్తకాలు పెన్నులు పలకలు పెన్నులు కొనుకుంటానికి పిల్లల పై ఆర్థిక భారం లేకుండా చేయాలనే ఉద్దేశంతో వాటిని ఉచితముగా ఇవ్వాలని ఆలోచనతో ఈ రోజు పెన్నులు నోట్ పుస్తకాలు పలకలు ఉచితంగా స్కూల్ టీచర్ల అధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది .నోట్ పుస్తకాలు ఇవ్వటానికి ఆర్థిక సహాయం అందించిన గ్రామ సర్పంచ్ అనూష కి పీతల నాని కి అడ్డాల సత్యనారయణకు యర్రా శివాజీ కి ధన్యవాదములు తెలియ చేసుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో స్కూల్ ఛైర్మన్ పీతల తంబి , గ్రామ సచివాలయం సెక్రటరీ రఘువమ్మ , పిల్లల తల్లి తండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీడీపీ బస్సు యాత్రతో గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

# అధికార పీఠం కదులుతుంది

**టీడీపీ చేసిన అభివృద్ధి సెల్ఫీ రూపంలో చూపిస్తేనే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెన్నులో ఓటమి భయం పుడుతుంది**

**ఎడ్యుకేషనల్ హబ్ గా ఉన్న నరసరావుపేటను గోపిరెడ్డి మాదకద్రవ్యాల పబ్ గా మార్చేశారు**

**గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో వేల కోట్ల అక్రమ మైనింగ్ చేశారు**

**టిట్కో గృహాలు లబ్ధిదారుల కాకుండా వైసీపీ గుండాలకు కట్టబెట్టడానికి కుట్ర పన్నారు**



పల్నాడు జిల్లా నరసరావుపేట జూన్ 30 ( ప్రజా పాలన ప్రతినిధి) :నరసరావుపేట నియోజకవర్గంలో టీడీపీ బస్సు యాత్ర,టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి సెల్ఫీలతో స్థానిక వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధికార పీఠం కదిలి శ్రీనివాస్ రెడ్డి వెన్నులో ఓటమి భయం పుట్టిందని విమర్శించారు. నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు స్థానిక వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పై ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ...... బస్సు యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని టీడీపీ నాయకులు,కార్యకర్తలతో పాటు,వైసీపీ ప్రభుత్వంలో దగా పడిన సామాన్య ప్రజలు కూడా శ్రీనివాస్ రెడ్డి అవినీతి పాలను వ్యతిరేకంగా బస్సు యాత్రకు సంఘీభావం తెలుపుతుండడంతో ఎమ్మెల్యే గోపిరెడ్డి అధికార పీఠం కదిలి వెన్నులో ఓటమి భయం పుట్టిందన్నారు.టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి భవనాల వద్ద సెల్ఫీ ఫోటోలు పెడితేనే గోపిరెడ్డి ఓటమియంతో గజగజ వణుకుతున్నారని టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి మొత్తం ప్రజలకు వివరిస్తే గోపిరెడ్డి నియోజకవర్గం వదిలి పారిపోతారని డా.చదలవాడ అరవింద బాబు ఎద్దేవా చేశారు.జేఎన్టీయూ కళాశాల అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని కళాశాలకు స్థలం కేటాయించింది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 35 కోట్ల రూపాయలతో కళాశాల భవనాలు నిర్మించింది కోడెల శివ ప్రసాద్ రావు హయాంలోనని గుర్తు చేశారు.వైసీపీ నాలుగేళ్ల పాలనలో జేఎన్టీయూ కళాశాల అభివృద్ధికి ఒక రూపాయి కూడా కేటాయించకుండా జేఎన్టీయూ అభివృద్ధి గురించి శ్రీనివాసరెడ్డి మాట్లాడటం సిగ్గుచేటన్నారు.వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి జేఎన్టీయూ కళాశాలకు చీకటి యుగం ప్రారంభమైందని తరగతి గదుల మధ్యలో నీళ్లు చేరి చెరువులను తలపిస్తున్నాయని కళాశాల బాగుకు శ్రీనివాస్ రెడ్డి ఏం చేశారో చెప్పాలని డా.చదలవాడ నిలదీశారు.టీడీపీ బస్సు యాత్రతో శ్రీనివాస్ రెడ్డి జేఎన్టీయూ కళాశాల విద్యార్థులకు చేసిన ద్రోహం ప్రపంచానికి తెలిసిందన్నారు.టీడీపీ బస్సు యాత్రతో శ్రీనివానరెడ్డి అవినీతి,అక్రమాలు ఒక్కొక్కటి వెలుగు చూస్తున్నాయని బస్సు యాత్ర శ్రీనివాసరెడ్డి అధికారానికి అంతిమయాత్రగా మారుతుందని జోష్యం చెప్పారు.ఎడ్యుకేషనల్ హబ్ గా ఉత్తమ పౌరులను రాష్ట్రానికి అందించిన నరసరావుపేట ను గంజాయి,గుట్కా,వంటి మాదకద్రవ్యాలను తీసుకొచ్చి నరసరావుపేటను మాదకద్రవ్యాల పబ్ గా మార్చారని ఇటీవల గుంటూరులో రోడ్డులో చిక్కిన 8 కేజీల గంజాయి అందుకు నిదర్శనమన్నారు.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో వేల కోట్ల అక్రమ మైనింగ్ చేశారని కోటప్పకొండ, గురవాయిపాలెం, ములకలూరులో గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అక్రమ మైనింగ్ అడ్డాలని పేర్కొన్నారు.అక్రమ మైనింగ్ పై జిల్లా కలెక్టర్,ఎస్ పి కి, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన వారు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని డా.చదలవాడ ఆవేదన చెందారు.టీడీపీ హయాంలో నిర్మించిన టిట్కో గృహాలు అసలైన లబ్ధిదారుల కాకుండా 400 మంది వైసీపీ గుండాలకు కేటాయించారని దీని పై లబ్ధిదారులతో కలిసి కోర్టుకు వెళ్లి న్యాయ పోరాటం చేసి గెలిచామన్నారు. 2018-19 అర్హుల జాబితాను అసలైన జాబితాగా గుర్తిస్తూ కోర్టు మున్సిపాలిటీ అధికారులకు పాత లబ్ధిదారులకు గృహాలు కేటాయించమని ఆదేశాలు జారీ చేసిందన్నారు. మున్సిపల్ కమిషనర్ను బలవంతపు సెలవులు పెట్టించి మున్సిపాలిటీ అధికారుల ను బెదిరించి టిట్కో గృహాలు అసలైన లబ్ధిదారులకు అందకుండా చేశారని డా.చదలవాడ అరవింద బాబు మండిపడ్డారు.గవర్నమెంట్ ఆసుపత్రిలో ఆసుపత్రి చైర్మన్,గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి 70 లక్షల అక్రమ బిల్లులు మార్చారని విజిలెన్స్ అధికారులు గుర్తించిన మాట వాస్తవం కాదని గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు.ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుంచి ఉచితంగా మొక్కలు తీసుకుని డివైడర్లు పై నాటి మొక్కల బిల్లుల చెల్లింపు పేరుతో గోపిరెడ్డి ప్రతి ఏటా 70 లక్షలు దోచుకుంటున్నారని అక్రమ బిల్లులు పెట్టడానికి కమిషనర్ ఒప్పుకోకపోతే బలవంతపు సెలవుల పై పంపి మున్సిపాలిటీ నిధులను నిలువు దోపిడీ చేసిన దోపిడి రెడ్డి శ్రీనివాసరెడ్డిని అన్నారు.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గంజాయి,గుట్కా,మట్కా, ఇసుక,మట్టి,అక్రమ రేషన్ బియ్యంతో నరసరావుపేట అవినీతి చక్రవర్తిగా తయారయ్యాడని డా.చదలవాడ అరవింద బాబు ఆరోపించారు.నరసరావుపేటలో చేసిన అవినీతి,అక్రమాలు బయటకు రాకుండా బిల్లుల పేరుతో నరసరావుపేట మున్సిపాలిటీ ఖజానాను దోచుకోవడానికి నరసరావుపేట నయూం లాగా ప్రభుత్వ అధికారులను బెదిరించి ప్రతిపక్ష నాయకులు వెన్నా బాలకోటిరెడ్డి,ఇబ్రహీంలను హత్య చేయించిన కిరాతకపురెడ్డి గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డియని విమర్శలు గుప్పించారు.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దృష్టిలో అభివృద్ధి అంటే దోచుకోవడం దాచుకోవడం,టీడీపీ ప్రభుత్వంలో కట్టిన భవనాల నేమ్ బోర్డులో పగలగొట్టమా? కోడేలా స్టేడియం నేమ్ బోర్డ్,టౌన్ హాల్ నేమ్ బోర్డ్,షాది ఖానా,పేదవారి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను ధ్వంసం చేసిన విధ్వంసపురెడ్డి గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డియని నిప్పులు చెరిగారు.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే అయ్యాక 126 మైళ్ళు విస్తరించి ఉన్న నాగార్జున సాగర్ కుడి కాలువ పూర్తిగా పూడిపోయి కల్వర్టులు పాడైపోయి నీళ్లు పారే పరిస్థితి లేక రైతుల భూములు బీడు వారి పోయాయని శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యేయ్యాక నరసరావుపేటను అన్ని విధాలుగా నాశనం చేశారని డా.చదలవాడ అరవింద బాబు ఆవేదన వ్యక్తం చేశారు.భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో టీడీపీ చేసే బస్సు యాత్రలను ప్రజలు స్వాగతిస్తున్నారని నరసరావుపేట నయా నయిం గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని ఓడించి తిన్న ప్రతి ఒక్క రూపాయిని కక్కించే అరవింద బాబును ఎమ్మెల్యేగా చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని డా.చదలవాడ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్,నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు షేక్ మాబు,తెలుగు యువత అధికార ప్రతినిధి మొహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ అవగాహనా తరగతుల్లో" ఈ శనివారంప్రసంగాలు

**"జర్నలిజం - సమాజం" అంశం పై ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ పూర్వ డి.జి.పి అరవిందరావు ఐ.పి.ఎస్. (రిటైర్డ్)**

**"గ్లోబల్ వార్మింగ్" అంశం పై విక్రమ సింహపురి యూనివర్సిటీ నెల్లూరు అసిస్టెంట్ ప్రొఫెసర్ సి. కిరణ్మయి**

విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి జూన్. 30:"డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులతో పాటు, రాష్ట్రం లోని వర్కింగ్ జర్నలిస్టులకు సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యం లో ప్రతి శనివారం నిర్వహిస్తోన్న "ఆన్ లైన్ అవగాహనా తరగతుల్లో" భాగంగా ఈ శనివారం (01-07-23) న "జర్నలిజం - సమాజం" అనే అంశం పై ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ పూర్వ డి.జి.పి కె. అరవిందరావు ఐ.పి.ఎస్. (రిటైర్డ్) శనివారం ఉదయం 9నుంచి 10 గంటల వరకు ప్రత్యేక ప్రసంగం చేస్తారని ఆ సంస్థ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ పోలీస్ సర్వీసు అధికారిగా వివిధ హోదాల్లో పనిచేసివిశ్రాంత జీవితం గడుపుతున్న అరవింద రావు ప్రవృత్తి రీత్యా రచయిత అని, సమాజానికి ఉపయోగ పడే పలు రచనలు ఆయన చేశారని కొమ్మినేని శ్రీనివాస రావు పేర్కొన్నారు. 'అనంతపురం' పట్టణానికి చెందిన అరవింద రావు విజయవాడ పోలీస్ కమీషనర్ గా పనిచేశారని ఆ ప్రకటనలో ఛైర్మన్ పేర్కొన్నారు. "గ్లోబల్ వార్మింగ్" అంశం పై విక్రమ సింహపురి యూనివర్సిటీ నెల్లూరు అసిస్టెంటు ప్రొఫెసర్ సి. కిరణ్మయి అదే రోజు(01-07-23) ఉదయం 8నుంచి 9గంటల వరకు " ప్రత్యేక ప్రసంగం ఇస్తారని, జర్నలిజం" కోర్సు విద్యార్థులు, వర్కింగ్ జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి చైర్మన్ గా తాము అధ్యక్షత వహిస్తామని, కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్.వి.కె. రెడ్డి పరిచయ కర్తగా, మీడియా అకాడమీ కంటెంట్ ఎడిటర్ కలమండ శరత్ బాబు సమన్వయ కర్తగా వ్యవహరిస్తారని చైర్మన్ ఆ ప్రకటనలో తెలిపారు.జూమ్ ఆన్ లైన్ అవగాహన తరగతుల్లో పాల్గొనే ఆసక్తి గల జర్నలిస్టులు జూమ్ యాప్ ఓపెన్ చేసిన తరువాత ఈ క్రింది వివరాలను ఎంటర్ చేసి పాల్గొనవచ్చు. Zoom Meeting ID: 815 9892 6979, Passcode: 12345

## వైభవంగా జగన్నాథ రథయాత్ర.....!



మచిలీపట్నం కల్చరల్ జూన్ 30: ప్రజాపాలన :ఇస్కాన్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర వైభవంగా జరిగింది. పూలతో, అంగరంగ వైభవంగా, అందంగా, అలంకరించిన రథంపై ఇస్కాన్ వారి పర్యవేక్షణలో రథయాత్ర శుక్రవారం పురవీధుల్లో సాగింది.నిజాంపేట బొబ్బిలి వేణుగోపాలస్వామి గుడి నుండి బయలుదేరి ఈడేపల్లి శక్తి గుడి సెంటర్ మీదుగా రేవతి సెంటర్, కోనేరు సెంటర్ అక్కడనుండి చలరాస్తా సెంటర్ మీదుగా తిరిగి వేణుగోపాలస్వామి గుడి నుంచి నిజాంపేట బొబ్బిలి వేణుగోపాలస్వామి గుడి వరకు ఈ యాత్ర జయ జయ జయ ధ్వానాల మధ్య కోలాహలంగా సాగింది. ఈ యాత్రలో ఇస్కాన్ భక్తులు హరే రామ, హరే కృష్ణ భజనలతోనూ,సన్నాయి మేళాలు, బ్యాండ్ మేళాలతో పాటు కోలాట ప్రదర్శనతో భక్తి పారవశ్యంతో నిర్వహించారు.పురవీధుల్లోని భక్తులు ఈ యాత్రలో పాల్గొని కృష్ణుడికి జై శ్రీ కృష్ణ అంటూ నీరాజనాలు పలికారు.ఈ ఊరేగింపు కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్,మోటమర్రి నారాయణ, పల్లపాటి సుబ్రమణ్యం హెచ్ జి రామ్ మురారి దాస్, హెచ్ జీ . దయానిధి ప్రభూజి, రామ్ లక్ష్మణ్ ప్రభూజి, గురునాథ్ కృష్ణదాస్, దయాసింద్, హరిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపా చట్టం రద్దు చేయాలని కోరుతూ పొన్నూరులో నిరసన



పొన్నూరు జూన్30( ప్రజా పాలన ప్రతినిధి) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మేధావులు, ప్రజాస్వామిక వాదులు, ప్రజాసంఘాలు, రచయితలు, కవులు కళాకారులు, మహిళా సంఘాలు, హక్కుల సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులపై ఆయా ప్రభుత్వాల ఆదేశాలతో పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శు క్రవారం ఉపారద్దు పోరాట కమిటీ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా చిలుకా చంద్రశేఖర్ కన్వీనర్ (ఉపా రద్దు పోరాట కమిటీ) మాట్లాడుతూ 2024లో జరగబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కేంద్రం లో మోడీ, తెలంగాణ లో కెసిఆర్, ఆంధ్రప్రదేశ్ లో జగన్ ప్రభుత్వాలు, ప్రజలు సమస్య లపై మాట్లాడుతున్న వారిపై "ఉపా'' చట్టాన్ని ప్రయోగిస్తూ అణిచివేత చర్యలకు పాల్పడుతున్నయన్నారు.తెలంగాణ లో తాడ్వాయి, ఆంధ్ర లో మంప, పెదబయలు స్టేషన్ ల పరిధిలో ఉపా కేసులు నమోదు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు.రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల 15న విజయవాడ ధర్నా చౌక్ లో మహా ధర్నా ను నిర్వహించనున్నామన్నారు.ఈ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డాక్టర్ టి రాజారావు, వంకాయలపాటి ప్రభాకర్ (పౌరహక్కుల సంఘం) బి కొండారెడ్డి రాష్ట్ర కార్యదర్శి (ప్రగతిశీల కార్మిక సమాఖ్య) కె కృష్ణ రాష్ట్ర కార్యదర్శి,తోడేటి శ్రీనివాస్ (కులనిర్మూలనా పోరాట సమితి) తమలపాకుల సుబ్బారావు (దేశ భక్త ప్రజా తంత్ర ఉ ద్యమం) బలగాని వెంకటేశ్వర్లు (గుడిసె వాసుల సంఘం) పొందుగల మస్తాన్ రావు, సామ్రాజ్యం,కుమారి, నైనా,మోషే తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి: కృష్ణాజిల్లా కలెక్టర్ పి రాజాబాబు



మచిలీపట్నం జూన్ 30: ప్రజాపాలన :జులై 1 వ తేదీన ప్రారంభిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఒక ప్రకటనలో కోరారు. జులై ఒకటో తేదీన జిల్లాలోని 38 గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష శిబిరాలు జరుగుతాయన్నారు. వాటి వివరాలు ఈ విధంగా తెలిపారు. అర్హత ఉండి ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకం లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. కొన్ని ధ్రువీకరణ పత్రాలు లేక ప్రభుత్వ పథకం లబ్ధి పొందని ప్రజలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకొని వారికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చన్నారు. శిబిరం జరిగే రోజున గ్రామ వార్డు వాలంటీర్లు అందరూ వారి పరిధిలో గల పౌరులందరినీ వారికి సంబంధించిన పత్రాలతో శిబిరానికి తీసుకుని వస్తారన్నారు. శిబిరంలో రిజిస్ట్రేషన్ డెస్క్ వద్ద టోకెన్ నెంబర్ చూపాల్సి ఉంటుందన్నారు. దృవీకరణ పత్రాలకు సంబంధించి మండలం లేదా మున్సిపల్ అధికారిని కలిసి వారు జారీ చేసిన పత్రాలను లేదా సంబంధిత ఎండార్స్ మెంట్లను తీసుకోవాలన్నారు. ఏదైనా ఇతర ఫిర్యాదుల కోసం జగనన్నకు చెబుదాం డెస్కును సంప్రదించాలన్నారు. మండల, మున్సిపల్ స్థాయి అధికారులు పౌరులు శిబిరానికి రాకమునుపే అన్ని పత్రాలు అభ్యర్ధనలను అర్హత మేరకు ఆమోదించాలన్నారు. ఏ పౌరుడైన తన పేరు ఇదివరకే ముందస్తు కార్యక్రమంలో నమోదు చేసుకోకపోతే వారి అభ్యర్ధనలను కూడా ఆ రోజే తీసుకొని తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండల లేదా మునిసిపల్ బృందం ద్వారా ఆమోదింపబడిన ధ్రువ పత్రాలు అదే రోజు పౌరులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు..

## బి.జే.పి. ఆధ్వర్యంలో గృహ సంపర్క అభియాన్



మచిలీపట్నం జూన్ 30: ప్రజాపాలన :మోడీ తొమ్మిది ఏళ్ళ పరిపాలన ,అభివృద్ధి సంక్షేమం, దేశ రక్షణ ,విదేశీ వ్యవహారాలకి సంబంధించిన గృహ సంపర్క అభయాన్ కార్యక్రమం స్థానిక గొడుగు పేటలో బిజెపి నాయకులు శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ కేంద్ర పథకాల కి, రాష్ట్ర స్టిక్కర్లు వేసుకుని ప్రచారం చేసుకోవడం, ప్రజలు తెలుసుకుంటున్నారన్నారు. అభివృద్ధి ,సంక్షేమం, ప్రగతి పథంలో ముందడుగు వేయడం మోడీ ప్రభుత్వం ఆశయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటి నుంచి మోడీ పథకాలకి , వీరి పరిపాలనకు , ప్రజా నీరాజనాలు పలుకుతున్నారని ,మంచి స్పందన కనబరుస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీరామచంద్రమూర్తి, తోట రంగనాథ్ నడ కుదిటి నాగ గాయత్రి, మత్తి వెంకటేశ్వరరావు , విన్న కోట సుబ్బారావు, మాదిరెడ్డి సతీష్ , వెన్న ఫణి రాజ్, ఘంటసాల శ్రీరామచంద్రమూర్తి, బొమ్మిడి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## రొంపిచర్ల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అకస్మాత్తుగా తనిఖీలు

**నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు**
**డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా ..నరసరావుపేట. జూన్ 30 (ప్రజాపాలన ప్రతినిధి): రొంపిచర్ల గ్రామంలో పర్యటించిన గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అకస్మాత్తుగా సందర్శించారు, అనంతరం హాజరు పట్టికను పరిశీలించి డాక్టర్లను వైద్య సదుపాయాల గురించి తెలుసుకొని ఆరా తీశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు జి. స్వాతి గారు, పి. జె. ఎన్. రెడ్డి గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని ఆరోగ్య కేంద్రానికి కావాల్సిన సదుపాయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నా మిత్రులకు రుణపడి ఉంటా: డాక్టర్ తిరుమలయ్య



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్. మనసున్న మధున్నకు జీవితాంతం నాకు ఈ అవకాశం ఇచ్చిన నా అంటూ ఉన్న నా మిత్రులకు రుణపడి ఉంటా. ఏర్పేడు మండలంలోని ఉత్కృతమాల గ్రామానికి చెందిన డాక్టర్ తిరుమలయ్య జడ్పిటిసి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అవకాశం ఇచ్చినప్పటి నుంచి ఆయన ఆదేశానుసారం అనుసరించి నా పని నేను చేసుకుంటూ పోతున్న నా కష్టానికి తగిన ఫలితాన్ని ఈరోజు మదన్న నాకు జేసిఎస్ గా మండల ఇంచార్జి ఇవ్వడం నాకు చాలా ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవకాశం రావడానికి కారణం నా మిత్రులు నా శ్రేయోభిలాషులు. వారందరికీ పేరుపేరునా నా ధన్యవాదములు.

## పార్లమెంట్ పార్టీ కార్యదర్శి,నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అల్లంశెట్టి మోహన్ రావు జన్మదిన వేడుకలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 30 (ప్రజాపాలన ప్రతినిధి) నరసరావుపేట పట్టణంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ పార్టీ కార్యదర్శి,నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అల్లంశెట్టి మోహన్ రావు జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా??చదలవాడ అరవింద బాబు కేక్ ను కట్ చేసి మోహన్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా. చదలవాడ మాట్లాడుతూ......పార్లమెంట్ పార్టీ కార్యదర్శిగా,బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా అల్లంశెట్టి మోహన్ రావు పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నారని రానున్నది ఎన్నికల సంవత్సరం కాబట్టి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి మరింత కృషి చేయాలి అన్నారు. వైసిపి అవినీతి అక్రమాల పై అలుపెరగని పోరాటం చేస్తేనే ప్రజలు మనల్ని ఆశీర్వదించి అక్కున చేర్చుకుంటారన్నారు. జగన్ రెడ్డి దోపిడీని నిలువరించడానికి ప్రజలకు తెలుగుదేశం పార్టీ ప్రత్యామ్నయంగా కనిపిస్తుందని టీడీపీ నాయకులు,కార్యకర్తలు అందరూ కష్టపడి పని చేసి ప్రజల మద్దతుతో పార్టీని అధికారంలోకి తీసుకురావాలని డా. చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య,పట్టణ పార్టీ అధ్యక్షులు కడియాల రమేష్,షేక్ మాబు, అత్తులూరి సుబ్బారావు, షేక్ సుభాని,లక్కిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,రాం ప్రసాద్,బంగారం తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని సబ్ స్టేషన్ ముందు నిరసన..: సిపిఎం




నందికొట్కూరు ప్రజాపాలన ప్రతినిధి :నందికొట్కూర్ ,పెరిగిన విద్యుత్ బిల్లులతో జనం ఇబ్బందులు పడుతున్నారని పెంచిన విద్యుత్ బిల్లులు వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు, శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సిపిఎం కార్యాలయం నుండి బైక్ ర్యాలీగా పటేల్ సెంటర్ పాత బస్టాండ్ మీదుగా విద్యుత్ సబ్స్టేషన్ చేరుకొని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి సిపిఎం నాయకులు ఫకీర్ సాహెబ్ అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ సర్దుబాటు చార్జీల విధానాన్ని రద్దు చేయాలన్నారు, ట్రూ అప్ సర్దుబాటు చార్జీలు వసూలు నిలిపివేయాలన్నారు, స్మార్ట్ మీట్లను పెట్టరాదని డిస్కములను ప్రైవేటీకరాదని అన్నారు, ప్రభుత్వం ఒకేసారి సర్దుబాటు చార్జీల పేరుతో మూడు పోట్లు పొడిచిందన్నారు ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజలకు షాక్ ఇస్తున్నాయి గత సంవత్సరం కరెంటు చార్జీలు పెంచి 1400 కోట్ల రూపాయలు భారం మోపిందన్నారు, మోడీ ప్రభుత్వం ఆదేశాలకు లొంగిపోయిన జగన్ ప్రభుత్వం ప్రతినెల వంటగ్యాస్ లాగానే కరెంట్ ఛార్జీలు కూడా పెంచడానికి ఆదేశాలు ఇచ్చేసారన్నారు ,కరెంట్ కి బిల్లులో కాకుండా ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు ,సర్ చార్జీలు, విద్యుత్ సుంకం, సర్దుబాటు చార్జీలు ,ఇలా రకరకాల పేర్లు పెట్టి జనాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారన్నారు, గతంలో తెలుగుదేశ ప్రభుత్వం ప్రపంచ బ్యాంక్ ఆదేశాలకు లొంగి విద్యుత్ రంగాన్ని మూడు ముక్కలు చేసి సంస్కరణల పేరుతో చార్జీలు పెంచితే జనం తిరగబడ్డారు కమ్యూనిస్టులు ప్రాణ త్యాగాలు చేసి పోరాడన్నారు,నాడు కాంగ్రెస్ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేగా నిరాహార దీక్ష చేశారన్నారు ,కానీ నేడు ఆయన కుమారుడు జగన్ ప్రజలు తిరస్కరించిన విధానాలనే అమలు చేస్తూ మోడీ జగన్ కలిసి సామాన్యుల నడ్డి విరుస్తున్నారు ఉన్నారు, తక్షణమే విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు ,ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బెస్తరాజు, టి గోపాలకృష్ణ, ఎం కర్ణ, రంగమ్మ, సాజిదాబి, ప్రజా సంఘాల నాయకులు రాము, సురేష్, నరసింహులు, రామిరెడ్డి, శివ, నారాయణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ ఆజాద్ రావణ పై అత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండించిన మాల మహానాడు నాయకులు




యెమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి :గత రెండు రోజుల క్రితం ఉత్తరప్రదేశ్ లో చంద్రశేఖర ఆజాద్ రావణ ఒక దళిత ఉద్యమ నేత పైన జరిగిన అత్యాయత్నాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల మహానాడు నాయకులు గడ్డం నాగేంద్ర, రాయలసీమ అధ్యక్షులు నరసప్ప, త్రీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి దళితులపై జరుగుతున్న దాడులు అంతకు అంత పెరుగుతూ ఉన్నాయని ఈ బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి దళితులకు రక్షణ కరువైందని దళిత చట్టాలు నీరు గారుస్తున్నారు ,దళితులు అణచివేయబడుతున్నారని, అతి చిన్న వయసులో తన జాతి కోసం మేలు చేయడానికి, సమాజంలో వివక్షతను తొలగించడానికి, అందరు సమానమే అని చాటి చెప్పడానికి చంద్రశేఖర్ ఆజాద్ రావణ ఒక ఉద్యమంతో జై భీమ్ ఆర్మీ అనే ఒక సంఘముతో ఆయన నడిపిస్తూ, అక్కడున్నటువంటి నిమ్న వర్గాలను కలుపుకొని వారి యొక్క అభ్యున్నతికి అభివృద్ధికి పాటుపడుతూ కుల వివక్షత దళితులపైన దాడులను ఖండిస్తూ దూసుకొబోతున్న అతి చిన్న వయసు చంద్రశేఖర్ ఆజాద్ గారిని మొన్న జరిగిన అత్యాయత్నం భారతదేశానికే చెంపపెట్టు అని, భారతదేశ మనుధర్మం ప్రకారము మీరు చెబుతున్నటువంటి యుగాలు గ్రంధాలు లో ఉన్న వర్ణ వ్యవస్థను పెంచి పోషించడానికి ఈ బిజెపి ప్రభుత్వం శాయశక్తుల ప్రయత్నం చేస్తుందని ,కానీ అది ఎప్పటికీ సాధ్యం కాదని, భారత దేశంలో బహుజనులు దళితులు ఉన్నంత కాలము మీయొక్క మన ధర్మ వ్యవస్థ అన్నది సాగదు, ఆ వ్యవస్థ రాదు అని. ఖరాఖండిగా హెచ్చరించిన రాష్ట్ర నాయకులు గడ్డం నాగేంద్ర. అక్కడున్నటువంటి ప్రభుత్వాలపైన దళితులు యొక్క వివక్షతను ఎత్తిచూపి 27 కేసుల్లో ముద్దాయిగా ఉండి కోర్టుల చుట్టూ తిప్పిన, జైల్లో వేసి హింసించిన, ప్రాణభయం చూపించిన ,పట్టు వదలని విక్రమార్కుల దళితుల కోసం పాటుపడుతున్న మా సహోదరుడు చంద్రశేఖర్ ఆజాద్ గారికి ఏ ఆపదైన అపాయము అయినా జరిగినచో అన్ని రాష్ట్రాల దళిత నాయకులు ఏకమై ఒక తీవ్రమైన ఉద్యమాన్ని సృష్టిస్తామని దీనికి బాధ్యత కేంద్ర ప్రభుత్వం బిజెపిది ,అక్కడ ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వ బీజేపీ దే అని ఈ సందర్భంగా వారు తీవ్రంగా ఖండించారు. అలాగే ఈ సందర్భంగా రాయలసీమ అధ్యక్షులు నరసప్ప మాట్లాడుతూ దళితులను తుద ముట్టించాలని, దళిత చట్టాలు నీరుగార్చాలి అని భారత రాజ్యాంగాన్ని మార్చాలి ,వాళ్ళ మనుధర్మాన్ని మళ్లీ తీసుకురావాలి ,వాళ్ళ వర్ణ వ్యవస్థ ద్వారా దళితులను బానిస బతుకులుగా చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. అదే జరిగిన రోజు దళిత ఉద్యమం అంటే ఎలా ఉంటుందో దళితుల యొక్క సత్తా ఎలా ఉంటుందో చంద్రశేఖర్ ఆజాద్ గారి ప్రాణానికి హాని జరిగితే దళిత చైతన్యం ఎలా ఉంటుందో రుచి చూపిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు కోడుమూరు నాయకులు సురేంద్ర ఎమ్మిగనూరు నాయకులు జిల్లా నాయకులు మధుబాబు ఆదోని డివిజనల్ నాయకులు రాజులప్ప తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ హాస్టళ్లలో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి వసతి కల్పించండి



విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహాలలో సీట్ల కొరతను పరిష్కరించండి ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : ప్రభుత్వ హాస్టళ్లలో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి అడ్మిషన్ ఇచ్చి వసతి కల్పించాలని బి. డి. ఎస్. ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఆదోని పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం నందు బహుజన డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్(బి. డి. ఎస్. ఎఫ్)ఆధ్వర్యంలో పరిపాలన అధికారి గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి. డి. ఎస్. ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ అదోని డివిజన్ పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వ హాస్టళ్లలో సీట్ల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కళాశాల లేక పాఠశాలలో అడ్మిషన్ లభించిన ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో సీట్లు లభించకపోవడంతో విద్యార్థులకు తమ గ్రామాలకు వేనుదిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యను పటిష్టం చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను గాలికి వదిలేశారని ఆరోపించారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి పేద బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టళ్లలో వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బి. డి. ఎస్. ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలను చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి. డి. ఎస్. ఎఫ్ నాయకులు వెంకటేష్,రాజు,శివ,జ్ఞానేశ్,విజయ్,రవీంద్ర పాల్గొన్నారు.

## బిజెపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న బిజెపి నాయకులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 30 (ప్రజా పాలన ప్రతినిధి) నరసరావుపేట పట్టణంలో గౌరవ ప్రధాని నరేంద్రమోదీ 9 సం. ల సేవ,సుపరిపాలన, పేదల సంక్షేమం కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి స్థానిక శివుని బొమ్మ సెంటర్లలో ని మెయిన్ రోడ్ లో ఉన్న వ్యాపార వర్గాల వారిని కలసి “మహాజన్ సంపర్క్ అభియాన్ “ నిర్వహించటం జరిగింది. బిజెపి నాయకులు ప్రతి షాపునకు వెళ్లి మోదీ 9సం. ల పాలనపై ముద్రించిన కరపత్రాలను అందించి పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి,సరళీకృత వ్యాపార లావాదేవీలు ఈ ప్రభుత్వం లో ఏ విధంగా మెరుగయ్యినాయో వారికి వివరించి ప్రతి షాపునకు స్టిక్కర్ లు అంటించి మోడీ పాలనకు మద్దతుగా వారిచే 9090902024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నరసరావుపేట అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఇత్తడి కిరణ్, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కామినేని హనుమంతరావు,పట్టణ అధ్యక్షుడు వీరమల్ల వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి కాకుమాను వెంకట కోటేశ్వరరావు, పట్టణ ఉఫాధ్యక్షుడు తవ్వా మల్లికార్జున్,మైనార్టీ నాయకుడు శ్రీ షేక్ హసన్, పట్టణ కోశాధికారి కోట వెంకట కేశవ సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి పెనుగొండ హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## అర్ట్స్ కాలేజ్ ముందు డీ స్ ఫ్ అధ్వర్యంలో ధర్నా




ఆదోని ప్రజాపాలన ప్రతినిధి: డీ స్ ఫ్ జిల్లా అధ్యక్షుడు రాజు ఉపాధ్యక్షుడు ధనాపురం మాట్లాడుతూ....లి సెమిస్టర్ ఎగ్జామ్ వాళ్లతో పాటు ఇయర్ ఎండ్ వాళ్లకు కూడా సప్లిమెంటరీ ఎగ్జామ్స్ నిర్వహించాలి ఎగ్జామ్స్ నిర్వహించకపోతే డిగ్రీ పూర్తి చెయ్యక చాలామంది విద్యార్థులు నిరుద్యోగులగ మిగులుతూ డిగ్రీ పాస్ కాలేక తల్లిదండ్రులకు సమాధానం చెప్పుకోలేక ఆవేదనకు గురై కూలీ పనుల కోసం దూరపు ప్రాంతాలకు వలస వెళ్తున్న పరిస్థితి ఏర్పడింది. కాబట్టి ఇప్పటికైనా రాయలసీమ యూనివర్సిటీ అధికారులు డిగ్రీ ఫెయిల్ అయిన విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని ఇయర్ అండ్ సెమిస్టర్ వాళ్లకు కూడా మరోసారి అవకాశం ఇవ్వాలని వారు మాట్లాడడం జరిగింది ఈ సమస్య పరిష్కారం కాకపోతే డిగ్రీ ఇయర్ అండ్ ఫెయిల్ అయిన విద్యార్థులని సెమిస్టర్ ఫెయిల్ అయిన విద్యార్థులని సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు మాట్లాడటం జరిగింది ఈ సమావేశంలో డీ స్ ఫ్ నాయకులు చిన్న మారుతి అరవింద్ రవిశంకర్ కృష్ణ మురళి పాల్గొనడం జరిగింది

## అజరామరం..మన అమరావతి'
## పుస్తకాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు



మంగళగిరి: అమరావతే ఎప్పటికైనా చారిత్రక రాజధానిగా నిలిచిపోతుందన్నారు టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబునాయుడు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో రిటైర్డు డిఎస్పీ బొప్పన విజయ్ కుమార్ సంకలనం చేసిన 'అజరామరం మన అమరావతి' పుస్తకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ– రైతుల త్యాగాలకు ధీటుగా, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఒక సర్వోత్తమమైన రాజధానిగా అమరావతిని ఎంపిక చేసుకుని, అసెంబ్లీ భవనాలు, హైకోర్టు భవనాలు, సచివాలయ భవనాలు, సీడ్ యాక్సిస్ రోడ్డు, దానికి అనుగుణంగా ఇతర రహదారులు నిర్మించుకుంటే ఇప్పుడీ పెద్దమనిషి వచ్చి రాజధానిని ముక్కలు చేస్తానంటే మనం నోరుమూసుకు కూర్చోకూడదన్నారు. భూములిచ్చిన రైతుల ఆవేదనని ఏమాత్రం పట్టించుకోని ఈ ముఖ్యమంత్రి రైతులు, ప్రజల ఉసురు తగిలి ఇంటికి పోయే సమయం వచ్చేసిందన్నారు. ఈ పెద్దమనిషి పిచ్చి చేష్టల వల్లే ఏపీలో భూముల ధరలు నేలమట్టమయ్యాయన్నారు. బొప్పన విజయ్ కుమార్ అనారోగ్యంతో బాధ పడుతున్నప్పటికీ ఈ పుస్తకాన్ని పట్టుదలతో తీసుకొచ్చారన్నారు. నాలుగేళ్ళ అమరావతి ఉద్యమాన్ని, అమరావతి రైతుల ఆకాంక్షల్ని, ఆవేదనల్ని, ఇబ్బందుల్ని, అణచివేతల్ని ఈ పుస్తకంలో పొందుపరిచారన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యుజేఎఫ్) నాయకులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, బి.శ్రీనివాస్, కలిమిశ్రీ, శాంతిశ్రీ, బి.యన్. ప్రసాద్, జి. నాగేశ్వరరావు, జిలాని, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు ఛార్జీల పెంపుపై సిపిఎం ధర్నా



నందిగామ జూన్ 30 ప్రజా పాలన ప్రతినిధి రాష్ట్ర ప్ర భుత్వం ఇటీవల కాలంలో పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో పట్టణంలో ని గాంధీ సెంటర్లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా కార్యదర్శి కే గోపాల్ మా ట్లాడుతూకరెంట్ బిల్లులతో జనానికి షాక్ తగు లు తుందన్నారు.ప్రజల కళ్ళు కప్పి దొడ్డిదారిన సర్దు బా టు చార్జీలు భారం వేసిందని,రానున్న కాలంలో స్మార్ట్ మీటర్లతో మరో ముప్పు పొంచి ఉంటుందన్నారు.సా మాన్యులను దోచి కార్పొరేటర్ జేబులు నింపుతున్న కేంద్ర ప్రభుత్వం సర్కార్ మాట తప్పిన జగన్ ప్రభు త్వంసామాన్యుల నడ్డి విరుస్తున్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దింపాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నందిగామ కమిటీ సభ్యు లు సయ్యద్ ఖాసీం, కర్రి వెంకటేశ్వరరావు, జి.గోపినా యుక్ ,జంగా దమోదర్ ,బి.లాజర్ , షేక్ హస్సన్ ,ఉ ప్పుతోళ్ళ స్వామి, శ్రీను ,నాగరాజు పుల్లయ్య. వెంకటే శ్వర్లు , తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ మేనిఫెస్టో పేదలకు వరం..:
## మాజీఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ జూన్ 30 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లోతెదేపా కార్యాలయం నందు గురువారం పట్టణ తెదేపా కౌ న్సిలర్లు మరియు తెదేపా నేతలతో కలిసి తెలుగుదే శం పార్టీ పట్టణ సమావేశంలోమాజీ ఎమ్మె ల్యే తంగరాల సౌమ్య మాట్లాడుతూఇటీవల కాలంలో తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం ప్రజ లకు ఎన్నిక ల మేనిఫెస్టోని విడుదల చేసింది ఈ మే నిఫెస్టో ప్రతి ఒక్క పేదవాడికి ఒక వరం లాంటిదని అన్నారు టీడీపీ అధికారంలోకి రాగానే అమ్మకు వందనం కార్యక్రమం లో భాగంగా ఇంట్లో చదువుకున్న పిల్లలకు ఎంత మం ది ఉంటే అంతమందికి సంవత్సరానికి రూ.15 వేలు ఇస్తామన్నారుయువగళం నిధి కింద నెలకు యువ తకు రూ.3వేలు, ప్రతి రైతుకు రూ.20వేలు ఆర్థిక సా యం, బీసీలకు రక్షణ చట్టం, దీపం పథకం కింద సంవ త్సరానికి మూడు సిలిండర్లు ఉచితంఅన్నారు.ప్రతి ఒక తెలుగుదేశం పార్టీ కార్యకర్త టిడిపి మేనిఫెస్టోను ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి,ఓటర్ జాబితా లపై పర్యవేక్షణ తప్పనిసరి. ఎవరు ఎటువంటి మ న స్పర్ధలు లేకుండా ఒకరికి ఒకరు సహకారంతో అంద రూ కలిసికట్టుగా పని చేసుకుంటూ పోవాలన్నారు

## తప్పులు తడకగా ఓటర్లు జాబితా, బోగస్ ఓట్లు తొలగించండి:
## కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి "పులివర్తి నాని"



తిరుపతి జిల్లా, ప్రజాపాలన న్యూస్, చంద్రగిరి నియోజకవర్గంలో గతకొన్ని రోజులుగా బోగస్ ఓట్ల వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోందని తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గారు ఆరోపించారు. శుక్రవారం పార్టీ నేతలతో కలిసి కలెక్టర్ వెంకటరమణ రెడ్డి గారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పులివర్తి నాని గారు మాట్లాడుతూ 6 మండలాల్లో ఎక్కడ ఓటర్ల జాబితాలను పరిశీలించినా, సర్వే చేసినా.. తప్పుల తడకలుగా దర్శనమిస్తున్నాయన్నారు. దీంతోపాటు వందల సంఖ్యల్లో బోగస్ ఓట్లు వెలుగు చూస్తున్నాయని, అంతేకాకుండా ఒకే ఇంటి నెంబర్‌పై పదుల సంఖ్యల్లో బోగస్ ఓట్లు ఉండటం గుర్తించామన్నారు. అలాగే ఒక డోర్ నెంబర్ లో నాలుగు ఓట్లు ఉంటే నాలుగు బూతులుగా విడగొట్టి ఓటర్లను గందరగోళానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల ఓట్లు తొలగించే ప్రయత్నాలు చేస్తీన్నారని మండిపడ్డారు. ఓటర్లు జాబితానే తప్పుల తడకలుగా రూపొందించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నారని చెప్పారు. కీలకమైన పేజీల్లో.. చిరునామాలను గందరగోళంగా నమోదు చేస్తున్నారని అన్నారు. ఓటర్లు జాబితాను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. అంతేకాకుండా పోలింగ్ బూతుల మార్పిడి, కొత్త బూతులు ఏర్పాటు, తప్పులు తడకగా ఓటర్లు జాబితా, బోగస్ ఓట్లు తొలగింపు పలు అంశాలపై ఎన్నికల అధికారికి, ఓటరు నమోదు అధికారికి, రెవిన్యూ డివిజనల్ అధికారికి ఫిర్యాదు చేసినట్లు పులివర్తి నాని గారు తెలిపారు.

## జగన్ సర్కారును సాగనంపుదాం



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో రాక్షస పాలన రాచరిక పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని సాగనంపుదామని టిడిపి నేతలు పేర్కొన్నారు. శుక్రవారం టిడిపి, సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమొక్రసీ ఇతర పార్టీలు, యస్.సి,యస్.టి,బి.సి,మైనార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా ఆందోళన చేపట్టారు. స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయం నుండి డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు కళ్లకు గంతలు కట్టుకొని ర్యాలీ నిర్వహించారు. మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో... టిడిపి నేతలు కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి. అల్తాఫ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు,నాయకులు ఎరుకల మారెన్న, రోజా ఆర్ట్స్ ఉసేని, దర్జీ మోషన్న, కంపాడు చిన్న రంగన్న, యస్. హనుమంతు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ... "కదిరికోట ఆదెన్న" మాట్లాడుతూ... జగన్ సర్కారు తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.57,188 కోట్ల రూపాయల భారాన్ని మోపి విద్యుత్ వినియోగదారుల నడ్డి విరిచారని ఆవేదన చెందారు. స్మార్ట్ మీటర్లను మోటార్లకు బిగించి రైతులకు ఉరితాళ్లు గా మార్చారని మండిపడ్డారు. 73 ఏళ్ల చరిత్రలో... 20 మంది ముఖ్యమంత్రులు 7వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తే టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఒక్కరే తన హాయంలో 15 వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదన్నారు. విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలకు షాక్ ఇచ్చిన జగన్ సర్కార్ ను సాగనంపడానికి రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని, రానున్న ఎన్నికల్లో పసుపు జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. జగన్ పోవాలి! చంద్రన్న రావాలి! అని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. జగన్ పాలనను తరిమికొట్టేందుకు .. అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు ప్రజలను చైతన్యం చేసేందుకు ఐక్య ఉద్యమాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## జగనన్న సురక్ష ప్రజలకు వరం: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జూన్ 30 ప్రజా పాలన ప్రతినిధి పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నందు జగనన్న సురక్ష కార్యక్రమంపై ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సంద ర్భం గా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్య మంత్రి చేపట్టని విధంగా విప్లవాత్మకంగా కార్యక్రమాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకుంటు న్నారని అన్నారు.ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలను చే రువ చేస్తూ ప్రజాపాలన సాగిస్తున్నారన్నారు. జగన న్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి 11 రకాల సేవల ను ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. ప్రజలు గ తంలో ఏ ధ్రువీకరణ పత్రాల కోసమైతే ఇబ్బందులు ప డ్డారో వాటిని పరిష్కరించి జగనన్న సురక్షతో పూర్తి పరిష్కారం లభించేలా చేస్తున్నామన్నారు.ఎటువంటి యూజర్ చార్జీలు లేకుండా ఉచితంగా కుల,ఆదాయ జనన,మరణ, ధ్రువీకరణ పత్రాలతో పాటు కొత్త రేషన్ కార్డు,హౌస్ హోల్డ్ స్ప్లిట్టింగ్, మొబైల్ నెంబరు మరి యు పట్టాదారు ఆధార్ సీడింగ్ ఇన్ ల్యాండ్ రికార్డు లు తదితర 11 రకాల సేవలను అందిస్తున్నామని ఇ లాంటి సేవలను గతంలో ఏ ముఖ్యమంత్రి ఏనాడు చేసినట్టు రాష్ట్ర చరిత్రలో చూడలేదన్నారు. 4 మండ లాలలో నెలరోజులపాటు సచివాలయం వద్ద నిర్వ హించే కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది సంబం ధిత అధికారులు ఉంటారని అర్హత ఉండి ప్రభుత్వ ప థకాలకు దూరంగా ఉన్నా పైన తెలిపిన 11 రకాల సే వలు అందని వారు ఎవరైనా ఉంటే సద్వినియోగం చే సుకోవాలని కోరారు.అనంతరం జగనన్న సురక్ష ని యోజకవర్గ షెడ్యూల్ బ్రోచర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వ రరావు,మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేం ద్ర,వై స్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,పట్టణ పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, కన్నమాల శామ్యూల్,కమిషనర్ నాగమల్లేశ్వరరావు,తదితర ముఖ్య నాయకులు పా ల్గొన్నారు

## మెప్మా అర్బన్ మార్కెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ జూన్ 30 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లోని గాంధీ సెంటర్ లో పట్టణ పేదరిక నిర్మూలన సం స్థ– పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్ ను శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శుక్రవారం ప్రారం భించారు అనంతరం డ్వాక్రా మహిళలతో మాట్లాడి, మార్కెట్ ను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆ యన మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వయం సమృ ద్ధి సాధన కోసం పూర్తిగా డ్వాక్రా, పొదుపు సంఘాల మహిళలే యజమానులుగా తీర్చిదిద్దిన జగనన్న ఆ సరా మహిళామార్ట్ లు అర్బన్ మార్కెట్ ల ఏర్పా టు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ద్వారానే సాధ్యమైందన్నారు. మహిళలకు ఆర్థిక చేయూత అం దజేసి వారి జీవన ప్రమాణ స్థాయిని పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ సున్నా వడ్డీ వంటి ప థకాలను అమలు చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా చిన్న పట్టణాల్లో మహిళా సాధికారతకు భరోసా క ల్పించేందుకు మహిళా మార్ట్‌లు దోహదపడతా య న్నారు. బయటి మార్కెట్ల కంటే తక్కువ ధరకు మెప్మా అర్బన్ మార్కెట్ లో వస్తువులు అందుబాటులో ఉంచటం ద్వారా ప్రజల ఆదరణ పొంది అది మరింత అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయ రాం, పట్టణ పార్టీ అధ్యక్షులు దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ నల్లమల్లి మురళి, సముద్రాల మ ధు, ఉలవలపూడి నరేంద్ర, మెప్మా సివో సత్యవతి మ రియు సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు

## మేనిఫెస్టోలో ఆరు పథకాలు అద్భుతం: మాజీ ఎమ్మె ల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట జూన్ 30 ప్రజా పలన ప్రతినిధిపట్ట ణంలో 12వ వార్డు దుర్గాపురంలో ఇంటింటికి భవి ష్యత్తు గ్యారంటీ కార్య క్రమంలో శ్రీరాం తాతయ్య పాల్గొని మాట్లాడుతూఇటీవల కాలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నారా చంద్ర బాబు నాయుడు ప్ర కటించిన ఎన్నికల మేనిఫెస్టో చాలా అద్భుతం అని పేద ప్రజలకు చాలా ఉపయోగ కరంగా ఉంటుందని తాతయ్య అన్నారు సంపద సృష్టి, రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్న ఆయన మహిళా శక్తిని గౌరవించే మహాశక్తి, అమ్మకు వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, యువత కు తోడుగా నిలిచే యువగలం, బీసీల రక్షణ చట్టం, పూర్ టు రీచ్ పథకాల ద్వారా పేద, మధ్యతరగతి ప్ర జలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్ర మంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ సెక్రెటరీ మైనేని రాధాకృష్ణ వార్డు కౌన్సిలర్లు ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వర రావు నాయకులు కేళి నాగేశ్వరరావు, మొగిలి శ్రీనివా సరావు, చిలుకూరి కార్తీక్, గడ్డం రామారావు, పదిరి పా పిరెడ్డి, మోపిదేవి నాగబాబు, వేదులాపురి నాగేశ్వ రరావు, కొర్రకూటి సైదులు తదితరులు పాల్గొన్నారు

## సి.యస్.ఐ చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో
## ఎమ్మె ల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జూన్ 30 ప్రజాపాలన ప్రతినిధి: మండలం లోని కేతవీరునిపాడు గ్రామంలో నూతనంగా నిర్మించి న పరిశుద్ధ పౌలు సి.యస్.ఐ దేవాలయం ప్రారంభో త్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు మొండితోక జగ న్ మోహన్ రావు పాల్గొన్నారుఅనంతరం దైవ సేవకు లు, సంఘస్తులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ కన్వీన ర్ నెలకుదిటి శివ నాగేశ్వరరావు, దైవ సేవకులు మో జెస్ పాల్, పత్తిపాటి మెషక్, రవికుమార్, సుధాకర్, అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు .

## కరెంటు బిల్లులతో జనానికి
## షాక్.. వామ పక్షాలు



పెనుగంచిప్రోలు జూన్ 30 ప్రజా పాలన ప్రతినిధి:రా ష్ట్ర ప్రభుత్వం కరెంట్ భారాలు తగ్గించాలని విద్యుత్ సబ్ స్టే షన్ వద్ద శుక్రవారం సిపిఐ సిపి ఎం పార్టీ ల ఆ ధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం ఏ.ఇ పూర్ణ చంద్ర రావుకు వినతిపత్రాన్ని సీపీఐ,సిపిఎం పార్టీ ఆ ధ్వర్యంలో సమర్పించారు.ఈసందర్భంగా సిపిఐ సిని యర్ నాయకులు వల్లం కొండ. బ్రాహ్మం,సిపియంమం డల కార్యదర్శి వి.గురవయ్య మాట్లాడుతూ ఈ నెల విద్యుత్ బిల్లులు చూడగానే కరెంట్ షాక్ కొట్టింది. పె రిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారు. విద్యు త్ వాడకం పెరగటం కాదు. ప్రభుత్వం ఒకేసారి సర్దు బాటు ఛార్జీల పేరుతో మూడు పోట్లు పొడిచిందన్నా రు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు షాక్ ఇస్తున్నా యి. గత సంవత్సరం కరెంటు చార్జీలు పెంచి 1400 కోట్ల రూపాయల భారం మోపింది. స్లాబులు మార్చేశా రు. ప్రజల కళ్ళు కప్పి గత పది ఏళ్ల నుంచి వాడు కు న్న కరెంటుకు బిల్లులు కట్టినా మళ్లీ సర్దుబాటు ఛా ర్జీ ల పేరుతో జనం నెత్తిన తాజాగా 6 వేల కోట్ల రూపా యల భారం వేశారు. నాలుగేళ్లలో 25 వేల కోట్ల రూ పాయలు ప్రజల నెత్తిన మోపారు. ఈనెల బిల్లులో 2014 సంవత్సరంలో వాడుకున్న కరెంటుకు మళ్ళీ యూనిట్ 20 పైసలు, 2021 మే నెలలో వాడిన విద్యుత్తు యూనిట్కు మరో 20 పైసలు, 2023 ఏప్రిల్ నెలలో వినియోగించిన కరెంటుకు యూనిట్కు 40 పై సలకు కలిపి మొత్తం యూనిట్కు 80 పైసలు చొప్పు న జనం నెత్తిన బండ వేశారని వారు అన్నారు.ప్రజల కళ్ళు గప్పి దొడ్డి దారిన సర్దు బాటు చార్జీలు మోపార ని విమర్శించారు. పాదయాత్ర లోబాదుడే బాదుడు అన్న జగన్ ఆరుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల పై బాదుడే బాదుడు మోపి మాట తప్పాడని అన్నా రు. స్మార్ట్ మీటర్లు విధాన్నాని ట్రూవు అఫ్ సర్దు బాటు వసూళ్లు నిలిపి వేయాలని డిమాండ్ చేశారు.ఈ కా ర్యక్రమంలో సిపిఐ నాయకులు మాజీఎంపిపి.పొన్నం. నరసింహారావు. గడ్డం. శ్రీనివాసరరావు. కటారపు క న్నయ్య. కొత్తపల్లి. పుల్లయ్య.సిపిఎం పార్టీ నాయకు లువి.గురవయ్య.ధనమ్మ,పిడిమర్తి.బాబు,అక్కులు.ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ హీరోను చూస్తే ముచ్చటేస్తుంది



తమిళ యంగ్ హీరో శివ కార్తికేయన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. బుల్లి తెర నుండి తమిళ సినీ పరిశ్రమలో అడుగు పెట్టిన శివ కార్తికేయన్ పలు తెలుగు లో కూడా పలు సినిమాలతో అలరించాడు. ఆయన నటించిన సినిమాలు కొన్ని డబ్బింగ్ అవ్వగా కొన్ని డైరెక్ట్ తెలుగు సినిమాల్లో కూడా నటించాడు. ముఖ్యంగా జాతిరత్నాలు దర్శకుడు అనుదీప్ దర్శకత్వంలో ప్రిన్స్ సినిమా చేయడం ద్వారా తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువ అయ్యాడు. హీరోగా శివ కార్తికేయన్ కు ఆ సినిమా నిరాశ పరిచింది. అయినా కూడా ముందు ముందు ఆయన తెలుగు సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. శివ కార్తికేయన్ గురించి తెలిసిన వారు.. ఆయన అభిమానులకు ఆయన జంతు ప్రేమికుడు అనే విషయం తెల్సిందే. ఇప్పటికే సింహం మరియు ఏనుగును దత్తత తీసుకున్న శివ కార్తికేయన్ ఈసారి మరో సింహాన్ని దత్తత తీసుకుని వార్తల్లో నిలిచాడు. ఈసారి శివ కార్తికేయన్ షేరు అనే సింహాన్ని దత్తత తీసుకున్నాడట. తమిళ సినీ వర్గాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం షేరు అనే ఆ సింహం యొక్క పూర్తి బాధ్యత ఆరు నెలల పాటు శివ కార్తికేయన్ చూసుకుంటాడు. సెలబ్రెటీలతో పాటు సామాన్యులు కూడా కొందరు ఇలా జంతువులను కొన్ని నెలలు లేదా కొన్ని సంవత్సరాలకు దత్తత తీసుకోవడం వండలూరులోని అరిగ్నార్ అన్నా జూలాజికల్ పార్క్ లో కనిపించే దృశ్యమే. శివ కార్తికేయన్ దత్తత తీసుకున్న షేరు వయసు మూడు సంవత్సరాలు. అతడు ప్రతి రోజు ఆ సింహం కు సంబంధించిన ఆహార సంబంధిత అవసరాలు మరియు మెడికల్ సంబంధిత అవసరాలకు డబ్బు ఖర్చు చేస్తూ ఉంటాడు. మొత్తానికి శివ కార్తికేయన్ మంచి మనసు చాటుకోవడంతో చాలా మంది ఈ హీరోను చూస్తే ముచ్చటేస్తుంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఎంత డబ్బు ఉన్నా కూడా కొందరు చిన్న మనసు అవ్వడం వల్ల జంతువులను పట్టించుకునేందుకు ఆసక్తి చూపించరు. కానీ శి కార్తికేయన్ మాత్రం రెగ్యులర్ గా తన యొక్క మంచితనం మరియు దాతృత్వం ను చాటుకుంటూనే ఉంటాడు.

## వరల్డ్ వైడ్ అదిరే ఓపెనింగ్స్ అందుకున్న "స్పై".!




యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నిఖిల్ హీరోగా ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా దర్శకుడు గ్యారీ బి హెచ్ తెరకెక్కించిన లేటెస్ట్ ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ డ్రామా "స్పై". అయితే కాస్త మిక్సిడ్ రెస్పాన్స్ నే అందుకున్న ఈ చిత్రం యూఎస్ లో సాలిడ్ వసూళ్లు రాబడుతుంది. ఇక తెలుగు స్టేట్స్ కూడా మంచి ఆక్యుపెన్సీ ని కనబరిచిన ఈ చిత్రం దీనితో వరల్డ్ వైడ్ గా అయితే సాలిడ్ ఓపెనింగ్స్ ని అందుకుంది. మరి ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా మొదటి రోజు 11.7 కోట్ల గ్రాస్ ని అయితే రాబట్టింది. మరి ఇది నిఖిల్ కెరీర్ లోనే అత్యధికం అన్నట్టుగా తెలుస్తుంది. మొత్తానికి అయితే లాస్ట్ మినిట్ లో కూడా నిఖిల్ సాలిడ్ ఓపెనింగ్స్ ని అందుకున్నాడు. ఇక ఈ వారాంతంలో వసూళ్లు వస్తాయో చూడాలి. ఇక ఈ చిత్రానికి విశాల్ చంద్ర శేఖర్ మరియు శ్రీచరణ్ పాకల సంగీతం అందించగా ఈడీ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించారు.

## దిల్ రాజు పార్టీ.. ఫోకస్ మొత్తం ఆమెపైనే




తెలుగు చిత్ర సీమలో ఇప్పుడు ఉన్న ప్రముఖ నిర్మాతల్లో దిల్ రాజు ఒకరు. నిర్మాతగా ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను నిర్మించారు. వ్యక్తిగత జీవితంలోనూ ఎంతో సంతోషంగా ఉన్నారు. అయితే ఈయన కొన్నాళ్ల క్రితమే రెండో పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. వీరికి గత ఏడాది జూన్ 29న కొడుకు పుట్టాడు. తాజాగా తన కొడుకు మొదటి పుట్టిన రోజు వేడుకను ఘనంగా నిర్వహించారు దిల్ రాజు. ఈ పుట్టినరోజు వేడుకకు టాలీవుడ్ సినీ ప్రముఖులు హాజరయ్యారు. అయితే ఈ హాజరైన సెలబ్రిటీలందరిలో యంగ్ అండ్ టాలెంటెడ్ బ్యూటీ శ్రీలీల స్పెషల్ అట్రాన్ గా నిలిచింది. ఆమె అందానికి నెటిజన్లు ఫిదా అయిపోతున్నారు. చిత్ర పరిశ్రమలో ప్రస్తుతం ఎక్కువగా వినిపిస్తున్న పేరు శ్రీలీల. ఆమె నటించింది తక్కువ సినిమాలేనైనా.. తన నటన అందంతో 100 సినిమాల్లో నటించిన క్రేజ్ను దక్కించుకుంది. ఇప్పుడున్న ఆమెకున్న క్రేజ్ చూసి.. ప్రస్తుతం తెలుగులో ఉన్న స్టార్ హీరోయిన్లు సైడ్ అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.. స్టార్ హీరోలు సైతం శ్రీలీలనే తమ సినిమాలో హీరోయిన్ గా ఉండాలని ఆశ పడుతున్నారు. ప్రస్తుతం ఈ అందాల ముద్దుగుమ్మ పవన్ కళ్యాణ్ మహేశ్ బాబు బాలకృష్ణ రామ్ పోతినేని నితిన్ ఇలా వరుస స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా గడుపుతోంది. అలాగే ప్రస్తుతం తెలుగు చిత్రసీమలో ఉన్న బెస్ట్ ఫిమేల్ డ్యాన్సర్లలో కూడా శ్రీలీల ఒకరు. రీసెంట్ గా వచ్చిన ధమాకాలో ఆమె మాస్ బీట్ డ్యాన్స్ చూసి ఆడియెన్స్ ఫిదా అయిపోయారు. అలానే ఈ ముద్దుగుమ్మ ఓ పక్క సినిమాలు చేస్తూనే.. మరో పక్క యాడ్స్లో నటిస్తూ బ్రాండ్ అంబాసిడర్ గా మారిపోయింది. సోషల్ మీడియాలోనూ తన గ్లామర్ ఫొటోలను ఎప్పటికప్పుడు తన కొత్త ఫొటోలను షేర్ చేస్తూ అభిమానులతో టచ్ లో ఉంటోంది. అలా తన సొగసైన అందాలతో కుర్రకారును చిత్తు చేస్తోంది. ఈ భామ అందాలకు కుర్రాళ్లంతా ఫిదా అయిపోతన్నారు. తాజాగా నిర్మాత దిల్ రాజు కొడుకు మొదటి పుట్టినరోజు వేడుకలోనూ ఎంతో అందంగా కనిపించింది. మెరూన్ కలర్ ట్రెడిషనల్ డ్రెస్ లో నడుస్తూ కెమెరాకు పోజులిచ్చింది. ఆమె నడక అందం నవ్వుకు కెమెరాలన్నీ ఆమెవైపే చూస్తూ ఉండిపోయాయి. ఆమె ఎటు నడిస్తే అటే తిరిగాయి. వాటికి సంబంధించిన ఫొటలు వీడియోలు నెట్టింట్లో ఫుల్ ట్రెండ్ అయ్యాయి. అవి చూసిన అభిమానులు.. ఏం అందం రా బాబు అస్సలు తగ్గట్లేదుగా రోజురోజుకు పెరిగిపోతోంది అంటూ తెగ లైక్స్ కామెంట్లతో సోషల్ మీడియాను హోరెత్తిస్తున్నారు.

## "బ్రో" టీజర్ కి అదిరిపోయిన రెస్పాన్స్.!




యంగ్ హీరో సాయి ధరమ్ తేజ్ హీరోగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గెస్ట్ రోల్ లో నటించిన లేటెస్ట్ అవైటెడ్ చిత్రవేమే "బ్రో ది అవతార్". మరి దర్శకుడు సముద్రఖని తెరకెక్కిస్తున్న ఈ చిత్రం అన్ని పనులు కంప్లీట్ చేసుకొని ఈ జూలై రిలీజ్ కి సిద్ధం అవుతుండగా ఇక మేకర్స్ నిన్ననే ఈ సినిమా అవైటెడ్ టీజర్ కట్ ని అయితే రిలీజ్ చేసారు. మరి ఫుల్ ఎనర్జిటిక్ గా ఉన్న పవన్ తో ఈ టీజర్ మరింత పవర్ ఫుల్ గా మారగా సాయి తేజ్ కెరీర్ లో అయితే ఈ చిత్రం మరో హిట్ గా నిలుస్తుంది అనేలా టీజర్ కి క్రేజీ రెస్పాన్స్ వచ్చింది. మరి ఈ చిత్రం టీజర్ అయితే ఇపుడు అదిరే రెస్పాన్స్ తో దూసుకెళ్తుంది. లేటెస్ట్ గా 10 మిలియన్ వ్యూస్ తో కోటి వ్యూస్ ని ఈ టీజర్ క్రాస్ చేసేసింది. దీనితో బ్రో కి మాత్రం రెస్పాన్స్ అదిరిందనే చెప్పాలి. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా త్రివిక్రమ్ మాటలు స్క్రీన్ ప్లే ని అందిస్తున్నారు. అలాగే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మాణం వహించారు.

## "ఆదిపురుష్" ఓటిటి రిలీజ్ అప్పుడే?





ప్రభాస్ మరియు కృతి సనన్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా పాన్ ఇండియన్ చిత్రం ఆదిపురుష్. ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఇటీవల థియేటర్లలో విడుదలైంది, అయితే మెజారిటీ ప్రేక్షకుల అంచనాలను అందుకోవడంలో విఫలమైంది ఈ సినిమా. వాస్తవానికి ఆగస్ట్‌లో ఈ సినిమా ఓటిటి రిలీజ్ కానున్నట్లు తెలిసిందే. కాకపోతే అనుకున్న టైమ్ కంటే ముందుగా రిలీజ్ చేయాలని ఆదిపురుష్ మేకర్స్ నిర్ణయించుకున్నారని సోషల్ మీడియాలో ఒక పుకారు వ్యాపిస్తోంది. అయితే, ఆ పుకార్లు అవాస్తవం అని తెలుస్తోంది. డిజిటల్ డెబ్యూ ప్లాన్‌లో ఎటువంటి మార్పు లేదని తెలుస్తోంది. టి–సిరీస్ మరియు రెట్రోఫిల్స్ బ్యానర్‌లపై నిర్మించిన ఈ బిగ్గీలో సైఫ్ అలీ ఖాన్, దేవదత్తా నాగే, సన్నీ సింగ్ మరియు ఇతరులు ముఖ్యమైన పాత్రల్లో కనిపించారు.

## ఆ పది సినిమాల్లో రుద్రంగి ఒకటవుతుంది..!




జగపతి బాబు లీడ్ రోల్ లో మమతా మోహన్ దాస్ విమల రామన్ నటించిన సినిమా రుద్రంగి. అజయ్ సామ్రాట్ డైరెక్ట్ చేసిన ఈ సినిమా జూలై 7న రిలీజ్ అవుతుండగా సినిమాకు సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ గురువారం సాయంత్రం జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా నందమూరి బాలకృష్ణ వచ్చారు. ఈ ఈవెంట్ లో జగపతి బాబు సినిమాపై తనకున్న కాన్ఫిడెన్స్ ని ప్రేక్షకులతో పంచుకున్నారు. దర్శకుడు అజయ్ ఈ కథ తనకు చెప్పినప్పుడు కథ బాగున్నా తాను చేయనని చెప్పానని అన్నారు. నిర్మాత రసమయి బాలకిషన్ మొండిగా ఈ సినిమా చేయాల్సిందే అని అన్నారు. అందుకే ఈ సినిమా చేశాను. సినిమా అనుకున్న బడ్జెట్ కన్నా ఎక్కువే అయ్యింది అయినా కూడా ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సినిమా చేశారు. లెజెండ్ తర్వాత తాను చాలా సినిమాలు చేయగా వాటిలో చెప్పుకోడానికి పది సినిమాలు కూడా లేవు. రుద్రంగి ఆ పది లో ఒకటవుతుందని అన్నారు జగపతి బాబు. తనకు ఈ అవకాశాన్ని ఇచ్చిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సినిమా కోసం పనిచేసిన ప్రతి ఒక్కరు చాలా బాగా కష్టపడ్డారు. ఈ సినిమాతో వారందరికీ మంచి గుర్తింపు రావాలని అన్నారు. ఈ సినిమా దర్శకుడు అజయ్ కూడా ఈ సినిమా స్ఫూరితో మరో 100 సినిమాలు సృష్టించాలని అన్నారు. తన లాంటి ఒక కళాకారుడు ఒక సినిమా తీస్తే దాన్ని ఆశీవర్దించడం కోసం బాలకృష్ణ లాంటి స్టార్ హీరో రావడం కలలా ఉందని నిర్మాత రసమయి బాలకిషన్ అన్నారు. భవిష్యత్ తరాలకు తెలంగాణా పోరాట స్ఫూర్తిని తెలియచేయలానే సంకల్పంతో ఈ సినిమా చేశామని అన్నారు. పదేళ్ల కల ఇది.. జగపతి బాబు లేకపోతే ఈ సినిమా లేదు. ఆయనే ఈ సినిమాకు అన్నీ.. భీమ్ రావ్ దేశ్ముఖ్ పాత్రలో ఆయన అద్భుతంగా చేశారని రసమయి బాలకిషన్ అన్నారు. రుద్రంగి సినిమా తెలంగాణా బ్యాక్ డ్రాప్ కథతో వస్తున్న సినిమా. సినిమాలో మమతా మోహన్ దాస్ విమలా రామన్ లకు పవర్ ఫుల్ రోల్స్ పడినట్టు తెలుస్తుంది. ట్రైలర్ ఆసక్తికరంగా ఉండగా సినిమా ఆశించిన స్థాయిలో ఉంటుందా లేదా అన్నది జూలై 7న తెలుస్తుంది. చిత్ర యూనిట్ మాత్రం ఈ సినిమాపై చాలా నమ్మకంగా ఉన్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.